





తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ








సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం 14, నవంబర్ 2024 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-


# 20లక్షల ఇళ్లు కట్టిస్తాం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ప్రతీ నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు
- ఇందిరమ్మ రాజ్యంలో అడబిడ్డల పేరుతోనే ఇళ్లను
- 4 విడుతల్లో రూ.5లక్షలు
- మొదటి విడుతగా పునాది స్థాయి రూ.1లక్ష



అక్షరవిజేత,హైదరాబాద్ :

తెలంగాణ ప్రజలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు.. రాష్ట్రంలో పేద వర్గాల కోసం తర్వలోనే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు. ప్రజాభవన్‌లో మంత్రితో ముఖాముఖి సందర్భంగా ప్రజల నుంచి అర్జీలు తీసుకున్న పొంగులేటి.. అనంతరం తన వద్దకు వచ్చిన సమస్యల గురించి మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా ప్రజలు ఇళ్ల సమస్యల్ని తీసుకువచ్చారని, గత ప్రభుత్వాలు మాదిరి తాము

-మిగతా2లో

## బతుకమ్మ కుంటకు పూర్వ వైభవం

- హైడ్రా చీఫ్ రంగనాత్
- ఈ ప్రాంతంలో ఒక్క ఇల్లు కూడా కూల్చబోం
- అక్కడి నివాసితులకు హైడ్రా చీఫ్ భరోసా
- నేడు అక్కడి ప్రాంతాన్ని సందర్శించిన రంగనాథ్

10లో



# పిల్లలకు... డయాబెటిస్ ముప్పు!

## నేడు ప్రపంచ మధుమేహ దినోత్సవం




అక్షరవిజేత, హైదరాబాద్ :

డయాబెటిస్ అనేది పెద్దల్లో మాత్రమే కాదు పిల్లల్లో కూడా వచ్చే వ్యాధి. డయాబెటిస్ నిర్ధారణ చేయడం అంత సులభకరమైనది కాదు తరమైనది కాదు. పిల్లలకు వచ్చే ఇతర వ్యాధుల మాదిరిగానే డయాబెటిస్ ముప్పు పొంచి ఉంటుందన్న సంగతి మరవకూడదు.

2లో



## వికారాబాద్‌లో టెన్షన్...టెన్షన్

### - పట్నంనరేందర్ రెడ్డి అరెస్ట్

అక్షరవిజేత,వికారాబాద్ ప్రతినిధి:

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో అధికారులపై దాడి చేసిన కేసు కీలక మలుపు తిరిగింది. ఈ దాడికి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి ఉన్న అనుమానిస్తున్న పోలీసులు ఆయన్ని ఈ ఉదయం అరెస్టు చేశారు. ఉదయాన్నే వాకింగ్‌కు వెళ్లిన నరేందర్ రెడ్డిని ఫిలింనగర్‌లో అరెస్టు చేశారు. ఫిలింనగర్ సమీపంలో ఉన్న కేబీఆర్ పార్క్‌లో వాకింగ్‌కు

-మిగతా2లో



## దాడికి పాల్పడిన వారిని వదిలే ప్రసక్తే లేదు

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

అక్షరవిజేత,హైదరాబాద్

వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖండించారు. అధికారులపై దాడి చేయిస్తే వెనక్కి తగ్గుతాం అనుకుంటున్నారా, కేసీఆర్, కేటీఆర్,హరీశ్ రావు తలకిందులుగా తపస్సు చేసినా ప్రభుత్వాన్ని అస్థిరపరచలేరన్నారు. అభివృద్ధే తమ లక్ష్యం అని చెప్పారు. దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైనా వారిని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సచివాలయంలో నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఉద్యమ సమయంలో ప్రజలను రెచ్చగొట్టి ప్రాణాలు కోల్పోయేలా

-మిగతా10లో



## రహదారి ప్రమాధాల నివారణకు చర్యలు

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- ఆర్అండ్‌బి, జాతీయ రహదారులు, పీఆర్, రవాణా, వైద్య, మున్సిపల్,ఆర్టీసీ, సింగరేణి తదితర అధికారులతో సమావేశం

10లో

## విద్య,వైద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి..

### ఎంపీ కడియం కావ్య..




అక్షరవిజేత హన్మకొండ
జిల్లా బ్యూరో చీఫ్

విద్య, వైద్య రంగాలలో సమూల మార్పులు తీసుకువచ్చి మెరుగైన ఫలితాలు సాధించేలా అధికారులు ప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టాలని దిశ కమిటీ చైర్మన్ వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దిశ కమిటీ సమావేశాన్ని చైర్మన్ నిర్వహించారు. ఈ సందర్భంగా దిశ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యతనిచ్చి

-మిగతా10లో

## కాషాయ దళపతి రేసులో.. నలుగురు



రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఆ నలుగురు నేతల లాబీయింగ్..

2లో

# పిల్లలకు..డయాబెటిస్ ముప్పు!

## - (నేడు ప్రపంచ మధుమేహ దినోత్సవం)

**దయాబెటిస్ అంటే ఏమిటి:**

డయాబెటిస్ అనేది బ్లడ్ షుగర్ (గ్లూకోజ్) నిల్వలు పెరిగిపోవడమే. తీసుకున్న ఆహారము జీర్ణం అవ్వడానికి చక్కెర నిల్వలు ఉపయోగపడతాయి. శక్తి సమకూరుతుంది. డయాబెటిస్ ఉన్నవారికి ఈ గ్లూకోజ్ అంత త్వరగా కణాలకు చేరదు. ఇన్సులిన్ సమస్య ఉన్న కారణంగా వారికి ఈ గ్లూకోజ్ ఏ మాత్రమూ ఉపయోగపడదు. అటువంటి వారికి ఇన్సులిన్ ఇస్తే కానీ కణాలు ఈ గ్లూకోజ్ ను వినియోగించుకోలేదు అని కొడంగల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

**టైప్ 1 దయాబెటిస్:**

పాంక్రియాస్ లో ఉన్న కణాలు ఇన్సులిన్ ఉత్పత్తి కాకుండా అడ్డుకుంటుంది. కణాల నాశనం వల్ల ఇన్సులిన్ ఉత్పత్తి బాగా తగ్గేట్లు చేస్తుంది.

**టైపు 2 దయాబెటిస్ :**

ఇన్సులిన్ ను శరీరం సరిగ్గా వినియోగించుకోలేకపోతుంది . కాబట్టి గ్లూకోజ్ అనేది సంగ్రహించలేకపోతుంది. బాల్యంలో మధుమేహం అనేది పిల్లల్లో అనుకోకుండా వచ్చే ప్రమాదమని చెప్పొచ్చు. టైప్ వన్ దయాబెటిస్ అనేది ఏ వయసులోనైనా రావచ్చు. పిల్లలలో ఈ రకం దయాబెటిస్ ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. టీనేజ్ లో ఉన్న పిల్లలతో పాటు యువతలో ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉంది అని కొడంగల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

**లక్షణాలు :**

బాగా దాహం వేస్తుంది. మూత్ర విసర్జన ఎక్కువవుతుంది. ఆకలి బాగా వేస్తుంది. బరువు తగ్గిపోతుంటారు. మసక మసకగా కనిపిస్తుంది. అలసిపోయినట్టు ఉంటుంది. వికారము, చర్మము దురద, పొడిబారి పోవడం, జననాంగాల వద్ద ఇన్ఫెక్షన్ వస్తుంది. శ్వాస తీసుకోవటంలో ఇబ్బందులు ఏర్పడతాయి అని కొడంగల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

**నిర్ధారణ పరీక్షలు :**

డాక్టర్లు 3 పరీక్షలకు సిఫార్సు చేస్తారు. దయాబెటిస్ ఉన్న పెద్దలతో పాటు పిల్లలకు కూడా ఈ పరీక్షలు తప్పనిసరి అయింది. హెచ్ బి ఏ వన్ పరీక్ష, పరగడుపున ప్లాస్మా గ్లూకోజ్ పరీక్ష, ఓరల్ గ్లూకోజ్ టాలరెన్స్ పరీక్ష. ఈ పరీక్షలు చేసిన తర్వాత బ్లడ్ గ్లూకోజ్ నిల్వలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. సాధారణ మెటబాలిజం ఉందా? ముందస్తు దయాబెటిస్ ఉందా? లేదా దయాబెటిస్ ఉందా అనే విషయాలు తెలుస్తాయి . పిల్లలలో టైప్ వన్ దయాబెటిస్, టైప్ టు దయాబెటిస్ ఉంటే మాత్రం చికిత్స వేరుగా ఉంటుంది.

**అవగాహన :**


దయాబెటిస్ అనేది అనేక ఆరోగ్య సమస్యలు స్వాగతం పలుకుతుంది. సమస్యలకు సరైన చికిత్స, జీవనశైలి మార్పుల వల్ల దయాబెటిస్ నివారణకు అవకాశం ఉంది. దయాబెటిస్ ఉన్నవారికి హైపర్ టెన్షన్, రెటినోపతి, నెఫ్రోపతి, న్యూరోపతి సమస్యలు కూడా ఉంటాయి. బ్లడ్ గ్లూకోజ్ ఎక్కువగా ఉన్నవారికి తీవ్ర ప్రభావం ఉంటుంది అని కొడంగల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

**పిల్లల్లో యాజమాన్య పద్ధతులు :**

దయాబెటిస్ యాజమాన్య పద్ధతులు పాటిస్తే నష్టం జరగకుండా జాగ్రత్త పడవచ్చు. బ్లడ్ గ్లూకోజ్ పర్యవేక్షణ, ఇన్సులిన్ తీసుకోవడం, రక్తంలో చక్కెర నిల్వలు ఎక్కువగా లేదా తక్కువ కాకుండా చూడాల్సిన అవసరం ఉంది. పౌష్టికాహార చికిత్స, శారీరక శ్రమ ద్వారా పిల్లలలో దయాబెటిస్ రాకుండా అడ్డుకోవచ్చు.

**బ్లడ్ గ్లూకోజ్ పరీక్ష :**

బ్లడ్ గ్లూకోజ్ పరీక్ష పర్యవేక్షణ వల్ల దయాబెటిస్ ఉన్న వ్యక్తికి ఎంత గ్లూకోజ్ ఉందో తెలిసిపోతుంది. పిల్లల వైద్య సంరక్షకులు పిల్లలలో ఎంత గ్లూకోజ్ అవసరం ఉందో తెలియజేస్తారు. ఆ ప్రకారం వెళితే గాని పిల్లలలో ఎప్పుడెప్పుడు బ్లడ్ గ్లూకోజ్ పర్యవేక్షణ చేయాలో తెలియదు. గ్లూకోజ్ నిల్వలు ఏ స్థాయిలో ఉందో




తెలుసుకోవచ్చు. బ్లడ్ గ్లూకోజ్ మానిటర్ ద్వారా ఈ పరీక్షలు చేయవచ్చు. దీన్ని గ్లూకోమీటర్ అని కూడా అంటారు. పిల్లల వైద్య నిపుణుల చేత ఈ పరీక్షలు చేయించడం ఉత్తమం.

**ఇన్సులిన్ డెలివరీ సిస్టం :**

వివిధ రకాల పరికరాల ద్వారా ఇన్సులిన్ ఇవ్వచ్చు. ఈ ఇన్సులిన్ శరీరంలో చేరడానికి వేరువేరు పద్ధతులున్నాయి. ఇన్సులిన్ పంప్స్ ఉన్నాయి. ఇది చాలా ఉపయోగకరం. పిల్లలకు ఏ పరికరం ఉపయోగించాలో పిల్లల వైద్య నిపుణుల ను అడిగి తెలుసుకోవాలి. స్టాండర్డ్ నీడిల్ సిరంజి, చిన్న నీడిల్ సిరంజిద్ ద్వారా ఇన్సులిన్శరీరంలోకి ఎక్కిస్తారు.

**పౌష్టికాహారము :**

పిల్లలలో దయాబెటిస్ ఉంటే మాత్రం పౌష్టికాహారము చాలా అవసరం. దయాబెటిస్ యాజమాన్య పద్ధతుల ద్వారా దీనిని అరికట్టవచ్చు.

**కార్బోహైడ్రేట్స్ :**

45 నుంచి 60 శాతం కార్బోహైడ్రేట్స్ నుంచే క్యాలరీలు వస్తాయి. మనం తినే ఆహారంలో కార్బోహైడ్రేట్స్ ఉన్నప్పుడు మాత్రం ఈ క్యాలరీలు సమకూరుతాయి. డైటరీ కార్బోహైడ్రేట్స్ 100% వరకు బ్లడ్ షుగర్ అవుతుంది. శరీరానికి ఇదే ప్రధాన శక్తి అని చెప్పవచ్చు. ధాన్యాలు సరైన ఎంపిక అని చెప్పొచ్చు.

**ప్రోటీన్లు :**

10 నుంచి 20 శాతం వరకు క్యాలరీలు ప్రోటీన్ నుంచి సమకూరుతాయి. 50% డైటరీ పోటీ బ్లడ్ షుగర్ తయారు చేస్తుంది. డైటరీ ప్రోటీన్ల వల్ల శరీర కణజాల ఉత్పత్తికి దోహదపడుతుంది. శరీర ఎదుగుదలకు ప్రోటీన్ కీలక పాత్ర పోషిస్తుంది. హార్మోన్ల వృద్ధికి ఇది చాలా ముఖ్యం. ఎంజైములు, యాంటీ బాడీస్ కూడా ప్రోటీన్ల పాత్ర ఉంటుంది.

**శారీరక శ్రమ :**

వ్యాయామం అనేది చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పిల్లలకు మంచి జీవనశైలి వల్లే దయాబెటిస్ ను అధిగమించవచ్చు. ఇది సాధ్యమవుతుంది.టైపు వన్ దయాబెటిస్ కోసం శారీరక శ్రమ చాలా అవసరం. ప్రతిరోజు 60 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి. వ్యాయామం చేసిన తర్వాత బ్లడ్ గ్లూకోజ్ ను పర్యవేక్షించాలి. వ్యాయామం చేయకముందు తక్కువగా బ్లడ్ షుగర్ ఉన్నట్లయితే 15 గ్రాముల కార్బోహైడ్రేట్స్ ఇవ్వాలి. వ్యాయామం ఎక్కువగా చేసినట్లయితే అప్పుడు కూడా బ్లడ్ షుగర్ పర్యవేక్షించాలి. వ్యాయామం చేసిన తర్వాత బ్లడ్ షుగర్ ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవాలి. కార్బోహైడ్రేట్స్ అవసరం ఉందా? లేదా అనేది తెలుసుకోవచ్చు. ఇన్సులిన్ డోస్ సర్దుబాటు కూడా చేసుకోవచ్చు.

**ఫ్యాట్ :** తక్కువలో తక్కువ ముప్పై శాతం కేలరీలు ఫ్యాట్ తినడం వల్లే వస్తుందని చెప్పటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. 10% డైటరీ ఫ్యాట్ అనేది బ్లడ్ షుగర్ తయారు చేస్తుంది. ఫ్యాట్ వల్ల విటమిన్స్ అయినా ఏ, డి, ఈ, కే తయారు చేస్తుంది. శరీరానికి శక్తి సమకూరడానికి ఫ్యాట్ ప్రధాన ముడిసరుకు .ఫ్యాట్ వల్ల కార్బోహైడ్రేట్స్ ను శరీరం ఉత్పత్తి చేసుకుంటుంది.

**పిల్లలలో దయాబెటిస్ వస్తే ఏం చేయాలి :**

చాలామంది పిల్లలలో దయాబెటిస్ వచ్చినట్లయితే మాత్రం స్వీట్లు తినకూడదు అని చెబుతుంటారు. బర్తడే కేకు, కుకీస్, ఐస్ క్రీమ్ క్రీములను యధావిధిగా తినవచ్చు. కానీ ప్రణాళిక ప్రకారం స్వీట్లు తింటే ఏ ప్రమాదమో లేదు. ఇతర పిల్లలు మాదిరిగానే ఆటపాటల్లో పాల్గొనవచ్చు అని కొడంగల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

---

## వికారాబాద్‌లో
# టెన్షన్...టెన్షన్

వెళ్లి వస్తున్న పట్నం నరేందర్ రెడ్డి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ టైంలో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ఆయన అరెస్టును చుట్టూ ఉన్న అనుచరులు అడ్డుకున్నారు. పోలీసులకు అనుచరులకు మధ్య కాసేపు తీవ్ర తోపులాట జరిగింది. వికారాబాద్ జిల్లా లగచర్లలో ఫార్మా కంపెనీ కోసం భూ సేకరణకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. దీని కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ టైంలో జిల్లా అధికారులను పథకం ప్రకారం పిలిచి దాడి చేశారని సురేష్ అనే వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతానికి సురేష్ పరారీలో ఉన్నారు. అయితే కేసు విచారణలో భాగంగా సురేష్ ఫోన్ కాల్ లిస్టు చూసిన అధికారులు కీలక అంశాలను గుర్తించారు. గత కొన్ని రోజులుగా సురేష్ అనే వ్యక్తి పదే పదే పట్నం నరేందర్‌రెడ్డికి ఫోన్ చేసిన విషయాన్ని గుర్తించారు. మంగళవారం నుంచి ఈవిషయంలోనే పోలీసులు ఆరా తీస్తున్నారు. మరోవైపు బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి కూడా సురేష్ తమ కార్యకర్తేనంటూ ఒప్పుకున్నారు. ఫార్మా కంపెనీ ఏర్పాటు కారణంగా తన ఏడు ఎకరాలు పోతుందనే బాధలో ఉన్నాడని వివరించారు. అక్కడ ప్రజలందరితో కలిసి సురేష్ కూడా ప్రజాభిప్రాయాన్ని బహిష్కరించడానికి పట్నం నరేందర్ రెడ్డి తెలిపారు. లగచర్లలో ప్రజాభిప్రాయ సేకరణ బహిష్కరించిన వారిలో అన్ని పార్టీల వాళ్లు ఉన్నారని కానీ పోలీసులు కేవలం బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేసుకుంటున్నారని మండిపడ్డారు. సురేష్‌లాంటి కీలకమైన కార్యకర్తలు ఏన్నో సమస్యల చెప్పుకునేందుకు తరచూ ఫోన్ చేస్తుంటారని పట్నం నరేందర్ రెడ్డి వివరించారు. అంతమాత్రాన కుట్ర చేసినట్టు ఎలా అవుతుందని అన్నారు. ప్రభుత్వం కావాలనే ఇందులో బీఆర్ఎస్ నేతలను శ్రేణులను ఇరికించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. అక్కడ ప్రజలు చాలా కాలంగా తమ గోడు చెబుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి వినిపించుకోలేదన్నారు. ఇప్పటికే 50 మందికిపైగా వ్యక్తులను అరెస్టు చేసిన పోలీసులు సురేష్ కోసం గాలిస్తున్నారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. అరెస్టు చేసిన వారిలో కొందర్ని రిమాండ్‌కు తరలించారు. మిగతా వారిని స్టేషన్ బెయిల్ ఇచ్చి విడిచి పెట్టారు. లగచర్లతోపాటు దుద్యాల, కొడంగల్, బొంరాస్‌పేట్ మండలాల్లో పోలీసులు ఆంక్షలు విధించారు. ఇంటర్‌నెట్ సేవలు పూర్తిగా నిలిపివేశారు.

**బీఆర్ ఎస్ నేతలే చేశారు**

లగచర్ల ఘటనపై అధికార-విపక్షాల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. కేటీఆర్ చేసిన కామెంట్లపై మండిపడ్డారు సీఎం రేవంత్ బ్రదర్ తిరుపతిరెడ్డి. సీఎం రేవంత్‌రెడ్డి పేరు ప్రతిష్టలు దెబ్బతీసేందుకే హరీష్‌రావు, కేటీఆర్‌లు ఇలాంటివి చేస్తున్నారని ఆరోపించారుఅధికారులపై దాడి ఘటనలో ముమ్మాటికీ బీఆర్ఎస్ శక్తులు పని చేశాయన్నారు. నిందితులు ఎంతటి వారైనా సరే పోలీసులు అరెస్ట్ చేసి తీరుతారన్నారు. ఘటనలో గాయపడిన వికారాబాద్ జిల్లా కలెక్టర్, మిగతా అధికారులను బుధవారం ఆయన పరామర్శించారు.అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుంటే అమాయకులను రెచ్చగొట్టారని అన్నారు. ఈ విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు.హరీష్‌రావు మాదిరిగా మల్లన్నసాగర్ ప్రాజెక్ట్ కోసం రాత్రికి రాత్రే గ్రామాలను ఖాళీ చేయించి రైతులను వేధించలేదన్నారు. అమాయక రైతులను డబ్బులిచ్చి మరి రెచ్చగొట్టారని మండిపడ్డారు. ఎవరెన్ని కుట్రలు చేసినా కొడంగల్ అభివృద్ధి ఆగదని, ఈ నియోజకవర్గంలో కంపెనీలు రావడం ఖాయమన్నారు. అమాయక రైతులపై కేసులు పెట్టలేదని, దాడిలో పాల్గొన్నవారిపై మాత్రమే కేసులు నమోదయ్యాయని గుర్తు చేశారు. దాడులు ప్రేరేపించిన వారిని ఎవరినీ వదిలి పెట్టేదిలేదన్నారు సీఎం రేవంత్ బ్రదర్ తిరుపతిరెడ్డి.

ప్రజలు గమనిస్తున్నారు - కేటీఆర్

వికారాబాద్ కలెక్టర్‌పై దాడి కేసు రాజకీయ రంగు పులుముకుంది. ఈ వ్యవహారంపై అధికార కాంగ్రెస్-విపక్షాల మధ్య మాటల యుద్ధం ముదిరిపాకాన పడింది. దాడి వెనుక ఎవరున్నా వదిలిపెట్టేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు చేసిన 10 గంటల్లోపే మాజీ ఎమ్మెల్యేని అరెస్ట్ చేశారు పోలీసులు. దీంతో బీఆర్ఎస్ కీలక నేతల్లో వణుకు మొదలైంది.వికారాబాద్‌లోని డీటీసీ సెంటర్‌లో పట్నం నరేందర్‌రెడ్డిని ఉంచారు. ఆయనను జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ప్రశ్నిస్తున్నారు. ఘటనకు సంబంధించిన డీటేల్స్ దగ్గర పెట్టి విచారణ మొదలుపెట్టారు. విచారణ అనంతరం వైద్యులను పిలిపించి పరీక్షలు చేయనున్నారు. డీటీసీ సెంటర్ నుంచి నేరుగా కోర్టులో హాజరు పరచనున్నారు పోలీసులు.

ఘటన కేసులో జరుగుతున్న పరిణామాలతో బీఆర్ఎస్ ఉలిక్కిపడింది. పట్నం నరేందర్‌రెడ్డి అరెస్ట్‌పై మాజీ మంత్రి కేటీఆర్ రియాక్ట్ అయ్యారు. పట్నం నరేందర్‌రెడ్డి అరెస్ట్‌ని తీవ్రంగా ఖండించారు. ఆయనను, లగచర్లలో అరెస్ట్ చేసిన రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఎప్పటిమాదిరిగానే రేవంత్ సర్కార్‌పై బురద జల్లే ప్రయత్నం చేశారు. ఉద్యమ కాలం నుంచి బీఆర్ఎస్ ఇలాంటి నిర్భంధాలు, అక్రమ అరెస్టలు ఎన్నో చూసిందన్నారు. ప్రజల తరఫున పోరాటం చేస్తుంటే బీఆర్ఎస్ నేతలను అరెస్టలతో భయపెట్టాలని చూస్తే అది మూర?పు చర్యే అవుతుందని ఎక్స్‌లో ప్రస్తావించారు.దాడి కేసులో జరుగుతున్న పరిణామాలను ఆ పార్టీ నేతలు గమనిస్తున్నారు. దీనిపై నోరు ఎత్తితే ఎటు వైపు టర్న్ అవుతుందోనని ఆలోచన చేస్తున్నారు. పోలీసులకు ఆధారాలు లభించిన తర్వాత, నోరు ఎత్తి ఇబ్బందిపడే బదులు సైలెంట్‌గా ఉండడమే మంచిదన్న అభిప్రాయం కొందరి నేతల మాట. మొత్తానికి విచారణలో నరేందర్‌రెడ్డి నోరు విప్పితే అసలు గుట్టు బయటపడుతుందని అంటున్నారు

---

# 20లక్షల ఇళ్లు కట్టిస్తాం

మాటిచ్చి, తప్పించుకోమని ప్రకటించారు. దాంతో పాటే అనేక ఇతర విషయాల్ని తెలిపారు.రాష్ట్రంలోని పేద ప్రజలకు ఎలాంటి రికమండేషన్లు అవసరం లేదన్న మంత్రి పొంగులేటి.. పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లనుఅందిస్తామని ప్రకటించారు. తమ ప్రభుత్వం పారదర్శ కంగా పనిచేస్తుందని.. గ్రామాల్లో సభలు నిర్వహించి, అందులో నిజమైన లబ్ధిదా రుల్ని ఎంపిక చేస్తామని తెలిపారు. ప్రతీ నియోజకవర్గానికి ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు గుర్తు చేసిన మంత్రి పొంగులేటి.. వచ్చే నాలుగేళ్లల్లో మొత్తంగా 20 లక్షల ఇళ్లు కట్టిస్తామని ప్రకటించారు. తొలి ప్రాధా న్యంగా.. ఇళ్ల స్థలం ఉన్న లబ్ధిదారులకు డబ్బులు అందిస్తామన్న మంత్రి పొంగు లేటి, తర్వాత ఇళ్లు లేని వారికి ప్రభుత్వ మే స్థలంతో పాటుగా ఇళ్లను అందిస్తుం దని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదా రులు కచ్చితంగా 400చ.అ స్థలంలో ఇల్లు నిర్మించాలని, అందులో తప్పని సరిగా వంటగది, బాత్రూమ్ ఉండాలని చెప్పారు. అలాగే.. ప్రజల అవసరాల మేరకు, 4 విడుతల్లో రూ. 5 లక్షలు అందించనున్నట్లు ప్రకటించారు. మొదటి విడుతగా పునాది స్థాయి పూర్తయిన ఇళ్లకు రూ. 1లక్ష, దర్వాజ స్థాయికి వచ్చాక మరోక రూ. 1.25 లక్షలు అందిస్తామన్నారు. ఇల్లు స్లాబ్ స్థాయికి వచ్చాక రూ. 1.75 లక్షలు, గృహప్రవేశం సమయంలో మిగిలిన రూ. 1 లక్ష రూపాయలు అందించను న్నట్లు తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో అడబిడ్డల పేరుతోనే ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమంతా బాగోలేదని తెలిపిన మంత్రి పొంగులేటి.. అయినా ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లను నిర్మించి ఇస్తామని ప్రకటించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో భూముల కుంభకోణాలు జరిగాయని ఆరోపించిన మంత్రి పొంగు లేటి.. ప్రస్తుత సమస్యల్ని పరిష్కరించేం దుకు ప్రత్యే కంగా ఆర్ఓఆర్ 2024 (కు తుది మెరుగులు దిద్దుతున్నట్లు ప్రకటించారు. రానున్న కొద్ది రోజుల్లోనే దేశానికి ఆదర్శంగా ఉండేలా కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకువస్తామని తెలిపారు. ఇందుకోసం.. రాష్ట్రంలోని మేధావులు, నిపుణుల సలహాలు తీసుకు న్నట్లు ప్రకటించిన మంత్రి పొంగులేటి.. ప్రతిపక్ష పార్టీల్లోని నాయకులు అందించిన మంచి సూచనలను కూడాపరి గణలోకి తీసుకున్నట్లు తెలిపారు.కేసీఆర్ పాలనలోని బీఆర్ఎస్ ప్రభుత్వం.. ధరణి పేరుతో దోపిడీలకు పాల్పడిందన్న పొంగులేటి.. ఆ కారణంగానే ఎన్నికల సమయంలో ధరణిని పీకి బంగాళాఖాతంలో పడేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. ఆ తప్పుల్ని తమ ప్రభుత్వం సరిదిద్దుతోందని, ఇక్కడి భూముల్ని విదేశీయులకు తాకట్టు పెట్టిన తప్పును సరిదిద్ది.. తాము ఎన్ఐసీ కి భూముల రికార్డు బాధ్యతలు అప్పగిం చినట్లు గుర్తుచేశారు. ఆనాటి పెద్దల కనుసన్నల్లో చాలా మంది భూముల్ని మాయం చేశారని, వాటన్నింటినీ తిరిగి స్వాధీనం చేసుకుని.. పేదవారికి అందిస్తామని మంత్రి పొంగులేటి ప్రకటించారు. ఈ ముఖాముఖిలో కొందరు నిరుద్యోగులు కూడా తన వద్దకు వచ్చారన్న మంత్రి పొంగులేటి.. గడిచిన 11 నెలలో 56 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. మరిన్ని ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఇప్పటికే.. గ్రూప్ 1 నుంచి గ్రూప్ 4 వరకు పరీక్షలు పూర్తయ్యాయని, వాటి ఫలితాల్ని ప్రకటించి, ఉద్యోగ భర్తీలు చేయనున్నట్లు వెల్లడించారు. అర్హులైన కొంత మంది రైతులకు రుణమాఫీ కొంత పెండింగ్ ఉందన్న మంత్రి పొంగులేటి.. ఇందిరమ్మ రాజ్యంలో మోసం జరగదని, అందరికీ న్యాయం చేస్తామని ప్రకటిం చారు. కేవలం 27 రోజుల్లో రూ. 18 వేల కోట్ల రుణ బకాయిలు తీర్చామన్నారు. ఇంకా 13 వేల కోట్ల బకాయిల్ని రద్దు చేయాల్సి ఉందని.. వాటిలో కొన్ని సాంకేతిక కారణా లతో నిలిచి పోయాయని అన్నారు. రెండు లక్షలకు మించి అప్పులున్న వారు.. ప్రభుత్వం తీర్చనున్న రుణా నికి అధనంగా ఉన్న సొమ్ముల్ని బ్యాంకులో కట్టేయాలని అన్నారు.మేము చేస్తున్న అప్పులు.. గత ప్రభుత్వ అప్పులు, అసలు కట్టేందుకే సరిపోతుం దన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధి, సంక్షేమాన్ని నడిపిస్తామని ప్రకటించా రు. రాష్ట్రంలో పండిన ప్రతీ గింజని కొంటామన్న మంత్రి పొంగులేటి.. జిల్లాల్లో ఏవైనా ఇబ్బందులు ఉంటే.. వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఎమ్మెస్పీ కంటే అదనంగా రూ. 500 ఇచ్చి కొనుగోలు చేస్తామని ప్రకటిం చారు. ఇందుకోసం ఎవరూ ధర్నాలు, రాస్తారోకోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. ఇప్పుడు.. కొందరు పచ్చరంగు కండువాలు కప్పుకుని రోడ్లపైకి వస్తున్నారని, కానీ వారంతా అధికారంలో ఉన్నప్పుడు రైతుల్ని జైల్లో పెట్టించారని గుర్తుచేశారు.

---

# కాషాయ దళపతి రేసులో నలుగురు


**అక్షరవిజేత, హైదారాబాద్:**

సంస్థాగత ఎన్నికలపై బీజేపీ ఫోకస్ పెట్టింది. బూత్ స్థాయి నుంచి మొదలుకుని రాష్ట్ర, జాతీయ అధ్యక్షుడి వరకు ఎన్నికల ప్రక్రియ ద్వారా నియామకం జరగనుంది. డిసెంబర్ నెలాఖరున రాష్ట్ర అధ్యక్ష పదవికి, జనవరిలో జాతీయ అధ్యక్ష పదవికి ఎన్నిక జరిగే అవకాశముంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడితోపాటు జాతీయ అధ్యక్షుడు ఎవరవుతారనే ఉత్కంఠ కాషాయ శ్రేణుల్లో కనిపిస్తోంది. అయితే రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఇప్పటికే నలుగురు నేతలు లాబీయింగ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ ఎవరు అవుతారనే దానిపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ గా పనిచేసి.. ఇప్పుడు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా కొనసాగుతోన్న బండి సంజయ్ కు మరోసారి పార్టీ అధ్యక్ష పగ్గాలు దక్కుతాయనే టాక్ వినిపిస్తోంది. బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడు అయ్యాక పార్టీలో జోష్ వచ్చిందంటున్నారు ఆ పార్టీ నేతలు. ఆయన ఆధ్వర్యంలోనే దుబ్బాక, హుజురాబాద్ బైపోల్ లో విజయంతో పాటు గ్రేటర్ ఎన్నికల్లో సత్తా చాటామంటున్నారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మీద గట్టిగా పోరాడిన నేతగా సంజయ్ కు క్యాడర్లో గుర్తింపు ఉంది. ఇప్పుడు మళ్లీ గ్రేటర్ ఎన్నికలు వస్తుండటంతో పాటు పార్టీ అధికారంలోకి వచ్చేంత పటిష్టం కావాలంటే సంజయ్ ను అధ్యక్షుడిని చేస్తేనే బాగుంటుందన్న అభిప్రాయాలున్నాయి.అసెంబ్లీ ఎన్నికలకు ముందు సడెన్ గా ఆయనను అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించడంతో బీజేపీ క్యాడర్ నిరుత్సాహానికి గురైంది. కట్టర్ బీజేపీ నేతగా.. మాస్ లీడర్ గా సంజయ్ కు యూత్ లో మంచి ఫాలోయింగ్ ఉంది. అందుకే అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయనను తప్పించడం వల్ల జరిగిన డ్యామేజ్ ను కంట్రోల్ చేసుకోవాలంటే తిరిగి మళ్లీ సంజయ్ నే ప్రెసిడెంట్ చేయాలన్న వాదన వినిపిస్తోంది.ఇక మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ పేరు బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది. బండి సంజయ్ ని అధ్యక్షుడిగా తప్పించి.. కిషన్ రెడ్డికి బాధ్యతలు ఇచ్చే సమయంలోనే ఈటల ప్రెసిడెంట్ అవుతారని చర్చ జరిగింది. కానీ ఆయనకు బాధ్యతలు ఇవ్వలేదు. అయితే ఈటల రాజేందర్‌ని పార్టీ ప్రెసిడెంట్ చేస్తే బీసీకి అవకాశం ఇచ్చినట్లు ఉంటుందని పార్టీ భావిస్తున్నట్లు టాక్.ఇక మరో నేత.. మెదక్ ఎంపీ రఘునందన్ రావు బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ రేసులో ఉన్నారు. ఆయన బీజేపీలో పుట్టి పెరిగిన నేత కాకపోయినా..ఆ పార్టీలో చేరగానే.. సిద్ధాంతాలను అడాప్ట్ చేసుకుని..ఆర్ఎస్ఎస్ బ్యాక్ గ్రౌండ్ నుంచి వచ్చిన నేతలా పార్టీ కోసం గళం వినిపిస్తుంటారు. అంతేకాదు ప్రశ్నించే గొంతుగా రఘునందన్ కు ప్రజల్లో గుర్తింపు ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో కూడా దుబ్బాకలో ఓడినా పట్టుబట్టి మెదక్ ఎంపీ టికెట్ తెచ్చుకుని గెలిచి సత్తా చాటారు రఘునందన్. ఇప్పుడు అధ్యక్షుడిగా అవకాశం ఇస్తే.. పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని ఆయన చెప్తున్నట్లు తెలుస్తోంది.బీజేపీ సీనియర్ లీడర్, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు కూడా పార్టీ అధ్యక్ష రేసులో ఉన్నారు. ఆయన పార్టీలో మొదటినుండి ఉన్న సీనియర్ నేత. గ్రేటర్ బీజేపీ ప్రెసిడెంట్ గానూ పనిచేసిన అనుభవం ఉంది. ఒకవేళ ఆయనకు పార్టీ ప్రెసిడెంట్ పగ్గాలు అప్పగిస్తే..ఎలా ఉంటుందని కూడా అధిష్టానం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కూడా కాషాయ దళపతి రేసులో ఉన్నట్లు టాక్ నడుస్తోంది.ఆశావహులు ఎక్కువగా ఉండటంతో..సామాజిక సమీకరణాలు..రాజకీయ పరిస్థితులపై లెక్కలు వేసుకుంటుందట పార్టీ హైకమాండ్. ప్రస్తుత పరిస్థితుల్లో ఏ నేతకు అవకాశం ఇస్తే బాగుంటుందనే దానిపై కసరత్తు చేస్తుందట. అధిష్టానం ఆలోచన ఎలా ఉన్నా నేతల లాబీయింగ్ మాత్రం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారానికి బీజేపీ హైకమాండ్ ఎలాంటి ముగింపు ఇస్తుందో చూడాలి.

# విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న చిన్నకోడూరు తహసీల్దార్‌ని సస్పెండ్ చేయాలి

**వర్కర్ కాంగ్రెస్ కమిటీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు అంకార్ మధు**

అక్షర విజేత సిద్దిపేట



చిన్నకోడూరు మండలం అల్లిపూర్ గ్రామానికి సంబంధించిన సర్వేనెంబర్ 9లో 35గుంటలు మరియు సర్వేనెంబర్ 261లో 37 గుంటలు 1994లో అల్లిపూర్ గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీవాసులకు ప్రభుత్వం పట్టాదారుడు ఐన తడసిన సురేందర్ రెడ్డినుండి 36 వేలకు ప్రభుత్వం కొనుగోలు చేసి దళితులకు కేటాయించడం జరిగింది. దానికి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని కాలనీవాసులకు అందించడం జరిగింది. అప్పటి పరిస్థితుల దృశ్య దళితులు వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకోలేదు. అప్పటినుండి కాలనీవాసులే ఇట్టి భూమిపై కబ్జా చేసుకొని నివసిస్తున్నారు. పహాని రికార్డులో 1994 నుండి ధరణి వచ్చేంతవరకు రికార్డుల్లో ఎస్సీ కాలనీ అని నమోదు అయి ఉన్నది. ధరణి వచ్చినప్పటి నుండి పట్టాదారుని భార్య శైలజ రెడ్డి పేరు మీదకి పట్టా దిగి రావడం జరిగింది.కానీ డిజిటల్ సైన్ కాలేదు.ఇట్టి భూమిని తిరిగి ఎస్సీ కాలనీకి కేటాయించాలని 29 తారీకు 4 నెల 2024 సంవత్సరం రాతపూర్వకంగా వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అప్పటినుండి ప్రతిరోజు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటూ కాలయాపన చేయడం జరుగుతుంది.దీనికి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీ ఉంటేనే తిరిగి ఎస్సీ కాలనీమీదికి పట్టా మార్పిడి చేయాల్సి వస్తది అని సమాధానం చెప్పడం జరిగింది.4 తారీకు/07 నెల/2024 సంవత్సరం రోజున పూర్తి ప్రొసీడింగ్ కాఫీతో లిఖితపూర్వకంగా రాసి ఇవ్వడం జరిగింది.అయినప్పటికీ నేటికీ తిరిగి ఎస్సీ కాలనీ పేరు మీదికి పట్టా మార్పిడి చేయలేదు.పట్టాదారుని వారసునితో కుమ్మక్కై ఇంతవరకు పూర్తి చేయలేదు. కాబట్టి విధుల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న చిన్నకోడూరు తహసిల్దార్ పై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ వెంటనే విధులు నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.

# త్యాగానికి ప్రతీక రక్తదానం: లయన్ కన్న

**లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు**



అక్షరవిజేత,జనగామ ప్రతినిధి:

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునే ప్రక్రియ రక్త దానం చేయడం త్యాగానికి ప్రతీక అని రెడ్ క్రాస్ సొసైటీ జనగామ జిల్లా కార్యదర్శి, లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు అన్నారు.లయన్స్ క్లబ్ జనగామ మిలీనియం అధ్యక్షుడు గాదె నర్సింహులు అధ్యక్షతన బుదవారం జరిగిన వివిధ సేవా కార్యక్రమాల లో కన్నా ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే రోజు పలు రకాల కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. లయన్స్ క్లబ్ ద్వారా గుర్తింపు పొంది సన్మానం పొందిన పారిశుధ్య కార్మికులు అదృష్టవంతులు అని అన్నారు. ఈ రోజు క్లబ్ పూర్వ అధ్యక్షుడు లయన్ కామిని శ్రీనివాస్ బాబు పుట్టిన రోజు సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు లో స్వయంగా రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించిన శ్రీనివాసు బాబును అభినందించారు. వీరి స్ఫూర్తి తో క్లబ్ కార్యదర్శి వి. వేణుగోపాల్ రెడ్డి, సభ్యులు కాముని ప్రసాద్ తో పాటు 11 మంది యువకులు రక్తదానం చేశారు, రక్తనిధి వైద్యాధికారి డా. పి. కరుణాకర్ రాజు దాతలను అభినందించారు. స్థానిక రైల్వే స్టేషన్ కూడలి వద్ద 45 మందికి మధుమేహ పరీక్షలు నిర్వహించి అవసరార్థులకు తగిన సూచనలు చేశారు. స్థానిక సంజీవిని ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనగామ మునిసిపల్ పారిశుధ్య సిబ్బంది ఎం. రవి ,కే. ప్రభాకర్, శివ సాయి, బి. ఎల్లమ్మ , ఏ. పోశమ్మ లను జ్ఞాపికలు బహుకరించి సన్మానించడం జరిగింది. పూర్వ గవర్నర్ లయన్ కన్నా పరశురాములు తో పాటు పూర్వ రీజియన్ చైర్మన్ లు ఏ . నర్సిరెడ్డి, శ్రీరాం శ్రీనివాస్ క్లబ్ అధ్యక్షుడు గాదె నర్సింహులు కార్యదర్శి వి. వేణుగోపాల్ రెడ్డి, కోశాధికారి బాండ బిక్షపతి వారి టీం సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో డా . గౌతం రెడ్డి, వేమల్ల నర్సింహా రెడ్డి , దాసరి సుమన్, కామిని శ్రీనివాస్ బాబు కాముని భరత్, కామిని రింక్కు , చరణ్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు





# జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలి

- ఈనెల నవంబర్ 14 నుండి 20 తేది వరకు 57వ వారోత్సవాలు.
- హాజరుకానున్న మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ తదితరులు.
- సిద్ధిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడెం లింగమూర్తి.



అక్షర విజేత సిద్దిపేట

ఈనెల నవంబర్ 14 నుండి 20 తేది వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు సిద్ధిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడెం లింగమూర్తి తెలిపారు. సిద్ధిపేటలో గ్రంథాలయం కార్యాలయంలో సిద్ధిపేట పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ తో కలిసి సిద్ధిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడెం లింగమూర్తి మాట్లాడుతూ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఈనెల నవంబర్ 14 నుండి 20 తేది వరకు ప్రతిరోజూ పలు కార్యక్రమలు చిత్రలేఖనం వ్యాసరచన సుడోకో క్విజ్ పోటీ పుస్తక ప్రదర్శన ముగ్గుల పోటీ కవి సమ్మేళనంలను గ్రంథాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 14 చిత్రలేఖనం ఉదయం 11 గంటలకు 15 పుస్తక ప్రదర్శన ఉదయం 11 గంటలకు 16 సుడోకు క్విజ్ ఉదయం 11 గంటలకు 17 కవి సమ్మేళనం మధ్యాహ్నం 2 గంటలకు 18 వ్యాసరచన పోటీ ఉదయం 11 గంటలకు 19 మహిళా దినోత్సవం మరియు ముగ్గుల పోటీలు ఉదయం 11 గంటలకు 20 ముగింపు సమావేశం బహుమతుల ప్రధానోత్సవం ఉదయం 11 గంటలకు ఉంటుందని అన్నారు. ప్రతి పాఠశాల నుండి ముగ్గురు సీనియర్లు ముగ్గురు జూనియర్లు ఈ పోటీలలో పాల్గొనాలని అందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చొరవ తీసుకోవాలని పోటీలో పాల్గొనే విద్యార్థులు పేర్లను ఈనెల 14 గ్రంథాలయం అధికారికి అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఎం సుధీర్ నంగునూరు మండల అధ్యక్షులు తప్పెట శంకర్ సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి కేదారి మధు యువజన పట్టణ అధ్యక్షులు గాయసుద్దీన్. నజ్జు తదితరులు పాల్గొన్నారు

# దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్న విద్య గురువు.

అక్షర విజేత తల్లాడ:



ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది వెనుకబడిన విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపి వారికి ఆర్థికంగా మరియు పుస్తక రూపంలో సహాయం అందించిన విద్య గురువు నేడు ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. అనేక సంవత్సరాల కాలంగా తల్లాడలో పలు కళాశాలలో విద్యా సేవలు అందించి అనేకమంది విద్యార్థులను ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దిన ఘనత పాప గంటి యోబు గురువులకు చెందుతుంది. అనేక సందర్భాలలో ఆర్థికంగా వెనుకబడిన



విద్యార్థులకు తన సొంత ఖర్చుతో పాఠ్యపుస్తకాలు కూడా అందించారు. విద్యార్థుల పట్ల ప్రేమతో మెలిగే ఉపాధ్యాయులకు అనుకొని రుమటాయుడు ఆర్థరైటిస్ రూపంలో అనారోగ్యానికి గురై ఆర్థికంగా కృంగిపోతు అప్పన్న హస్తాల కోసం ఎదురుచూస్తున్నారు. చాలీచాలని జీతంతో కుటుంబ పోషణ భారమైన ఈ రోజులలో అనారోగ్యానికి గురై హైదరాబాద్ హాస్పిటల్స్ లో చూపించుకుని స్తోమత లేక మంచానికే పరిమితమయ్యారు. కుటుంబ భారం మొత్తం తన మీదే ఆధారపడి ఉన్న తరుణంలో ఇలాంటి పరిణామం చోటు చేసుకోవడంతో దిక్కుతోచని స్థితిలోకి కుటుంబం వెళ్లిపోయింది. సహాయం అందించే దాతలు ఈ నెంబర్ కి 9866833720 ఫోన్ పే చేయగలరని కోరుచున్నారు.

# శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం

- అనంతమైన పుణ్యాలను అందించేదే కార్తీక మాసం
- భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



అక్షర విజేత గజ్వేల్:

కార్తీకమాసం మించిన మాసం మరొకటి లేదని, దీపారాధన ఈ మాసంలో చాలా శ్రేష్ఠమైదని బుధవారం నాడు మహా శివునికి అభిషేకాలు నిర్వహించి అనంతరం పసుపు, కుంకుమతో భారీ శివలింగాన్ని అద్భుతంగా రూపొందించి చుట్టూ దీపాలను వెలిగించి దీపోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్తీక మాసంలో ఉపవాస వ్రతాలు, దీపాలు వెలిగించడం, బంధు, మిత్రులతో వనభోజనాలు చేయడం వల్ల జన్మజన్మల పాపాలు ప్రక్షాళన జరిగి అనంతమైన పుణ్యఫలాలను ప్రసాదించే మహిమాన్వితమైన మాసం కార్తీకమాసం అన్నారు. మన భారతీయ సంస్కృతిలో కార్తీకమాసం వచ్చింది అంటే ఈ నెల రోజులు పండుగ పర్వదినాలే అన్నారు.

# సిద్దిపేట శివారులో చిరుత చర్యలు చేపట్టిన ఫారెస్ట్ అధికారులు




అక్షర విజేత సిద్దిపేట

సిద్దిపేట శివారులోని బూరుగుపల్లిలో మంగళవారం రోజు సాయంత్రం చిరుత, దాని పిల్లల సంచారంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అటవీశాఖ అధికారి పద్మ తమ సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. చిరుతల ఆచూకీ కోసం గాలిస్తున్నామని, బోన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. అయితే వారం క్రితమే స్థానికంగా చిరుత సంచారం పై సమాచారం ఉందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎఫ్ డి సి వంటేరు ప్రతాప్ రెడ్డి



అక్షర విజేత గజ్వేల్ :

సిద్దిపేట జిల్లా జగదేవపూర్ గ్రామానికి చెందిన వార్త రిపోర్టర్ బలరాం తండ్రి కొంపల్లి శివరాం సత్తయ్య మంగళవారం రోజు అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ ఎఫ్ డీ సి చైర్మన్ ప్రతాప్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట పీఏసిఎస్ చైర్మన్ ఇంద్రాసేన రెడ్డి,మండల బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మర్కూక్ మండల బిసిసిఎల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,మాజీ కో ఆప్షన్ ఎక్బాల్,మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ బాలకిషన్,నాయకులు ఐలయ్య,కనకయ్య,వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణానికి కారణమైన డ్రైవర్‌కు జరిమానా

అక్షర విజేత గజ్వేల్ :

ములుగు ఎస్ఐ విజయ్ కుమార్ కేసు వివరాలు తెలియపరుస్తూ 2016 సంవత్సరంలో ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగి ఒక వ్యక్తి మరణించడం జరిగింది.రోడ్డు ప్రమాదానికి కారణమైన డ్రైవర్ మద్ఫులా కుమారస్వామి తండ్రి పోచయ్య,గ్రామం వన్నారం,మండలం మానకొండూర్,జిల్లా కరీంనగర్,అప్పటి ఎస్ఐ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.బుధవారం రోజు గజ్వేల్ అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ బి.ప్రియాంక కేసు విచారణ జరిపి నేరస్తుని పై నేరం రుజువైనందున 10వేల రూపాయల జరిమానా విధించారు.నేరస్తునికి శిక్ష పడడానికి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.విజయసుధ,కోర్టు కానిస్టేబుల్ పరుశరాములు కీలక పాత్ర వహించారు.

# గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు





**అక్షర విజేత సిద్దిపేట**

బుధవారం పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, అదనపు కలెక్టర్లు, ఆర్సిఓ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, అన్ని దశల్లో ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను శాఖాధికారి, సంబంధిత పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ తో సమన్వయం చేసుకొని, ఒక రోజు ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. త్రాగునీటి వసతి, కేంద్రం శానిటేషన్ చేయాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, గాడ్జేస్, ఎలక్ట్రానిక్ పరికరాలు, అనుమతి లేని సామాగ్రిని, క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి , కేంద్రంలోకి రాకుండా చూడాలన్నారు సెంటర్ లలో సి.సి . కెమెరాలు ఏర్పాటుచేయాలని తెలిపారు. స్క్రైబ్ ల జాబితా పంపించినట్లు, వారికి సంబంధించి ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా విధుల సిబ్బంది, అధికారులు కేంద్రానికి ముందస్తుగా చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణలో ఎక్కడ సమస్యలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అబ్జర్వర్, రూట్ అధికారి, ఫ్లయింగ్ స్క్వాడ్, శాఖాధికారి, చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్లు అన్ని స్థాయిల వారికి పరీక్ష నిర్వహణ విషయమై తగు శిక్షణ ఇచ్చి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు సజావుగా పూర్తి చేయాలని చైర్మన్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, అడిషనల్ డీసీపీలు మల్లారెడ్డి, సుభాష్ చంద్రబోస్, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు.

## ముదిమాణిక్యం లో వ్యవసాయ విద్యుత్ మోటర్ చోరీ



**అక్షర విజేత: చిగురుమామిడి**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో గుర్తుతెలియనీ దుండగులు విద్యుత్ మోటారు ను చోరీ చేశారు. వివరాల్లోకి వెళ్తే ముదిమాణిక్యం గ్రామానికి చెందిన ముంజ ఎల్లయ్య అనే రైతు వరి పంట సాగు కోసం గ్రామ శివారులో ఉన్న వాగు వద్ద వ్యవసాయ మోటర్ ను ఏర్పాటు చేసుకొని వ్యవసాయం చేసుకుంటున్నాడు. మంగళవారం రోజువారీ లాగానే సాయంత్రం 6 గంటల వరకు అక్కడే ఉండి మోటర్ ఆఫ్ చేసి వచ్చాడు. బుధవారం ఉదయం 6 గంటలకు వెళ్లి చూడటం తో అక్కడ మోటర్ కనిపించకపోవడంతో చొరికి గురైనట్లు గుర్తించి. స్థానిక పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశాడు. మోటారు విలువ దాదాపు 20 వేల వరకు ఉంటుందని ఎల్లయ్య తెలిపారు. గతంలో కూడా ఈ పరిసర ప్రాంతంలో రెండు మోటార్లు, ఫుట్బాల్ పైపు చోరీకి గురైనట్లు స్థానికులు తెలిపారు.

# రైతుల ఫిర్యాదు మేరకు వీరోజ్ పల్లి ఐకెపి సెంటర్‌ను స్పందించిన విజిలెన్స్ అధికారులు...

**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**

మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం పరిధిలోని వీరోజ్ పల్లి గ్రామంలో జిల్లా విజిలెన్స్ అధికారులు బుధవారం ఐకేపీ సెంటర్ ను సందర్శించారు. రైతుల ఫిర్యాదు మేరకు ఐకెపి సెంటర్లకు వచ్చి తుకంలో రైతులకు జరుగుతున్న అన్యాయాం గురుంచి రైతులను అడిగి తెలుసుకున్నారు. తూకంలో ఎలాంటి అవకతవకలు జరిగిన అధికారులపై తక్షణమే వారిపై చర్యలు తీసుకుంటామనీ రైతులకు తెలియజేశారు. ఇకపై తూకంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని మండల అధికారులకు సూచనలు ఇచ్చారు. రైస్ మిల్లర్లు ఐకేపీ లో కాంట జరిగిన వడ్లుకు తరుగు తీసుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. రైతులకు న్యాయం జరిగేలా రైస్ మిల్లర్ల యజమానులకు సూచనలు ఇవ్వాలని రైతుల అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారులు అడిషనల్ ఎస్పీ ద్రోణాచార్యులు, ఎస్సై వెంకటేశ్వర్లు, సాంబశివులు, తహసీల్దార్, ప్రభాకర్, డిప్యూటీ తహసీల్దార్ రాజేశ్వరి, రైస్ మిల్లు అసోసియేషన్ అధ్యక్షులు కందుకూరి రవి, ఏపీఎం గోపాల్, రమేష్ సెట్ తదితరులు పాల్గొన్నారు.



## పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్‌ను ఖండించిన

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**



కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల కష్టాలను విస్మరిస్తూ, అభిప్రాయాలని తుంగలో తొక్కుతున్నప్పుడు ప్రతిపక్ష నాయకులు ప్రజలపక్షాణ నిలబడితే నిర్బంధించడం అప్రజాస్వామికమని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. అమాయక రైతుల పట్ల అప్రజాస్వామికంగా తీవ్ర నిర్బంధం ప్రయోగించటం దుర్మార్గమని అన్నారు. అరెస్ట్ చేసిన మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డిని, అమాయక రైతులని వెంటనే విడుదల చేయాలి డిమాండ్ చేశారు .ఫార్మా ఇండస్ట్రీ భూసేకరణ వెంటనే నిలిపివేయాలని, రైతులను ఆదుకోవాలని అన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం....?

**విద్యుత్ సిబ్బందికి కూడా పొంచి ఉన్న పెను ప్రమాదాలు...?**

**పట్టించుకోని అధికార యంత్రాంగం..**



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**

పెద్ద శంకరంపేట మండల కేంద్రలోని మంతన్ స్కూల్ ఆవరణ పక్కన ఉన్న విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్ఫార్మర్ వద్ద చెట్ల తీగలు అల్లుకొని కొన్ని మూగ జీవాలతో పాటు తిరిగే విద్యుత్ సిబ్బందికి కూడప్రాణ సంకటమే. అందుకే అక్కడ నుండి ఆ ట్రాన్స్ఫార్మర్ ముందుకు మార్చవలసిందిగా ప్రజలు కోరుతున్నారు. అధికార యంత్రాంగం ప్రతి సంవత్సరం ట్రీ కటింగ్ పేరిట వాటిని తొలగిస్తున్నామని చెప్తూనే ఉన్నారు . అయినా అక్కడక్కడ అవి దర్శనమిస్తూనే ఉన్నాయి దాంతో నిరంతరం పెద్ద శంకరంపేటలో సగం గ్రామలో విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుంది. విద్యుత్ వినియోగదారులు పలుమార్లు సంబంధిత శాఖ అధికారులకు విన్నవించిన పట్టించుకున్న దాఖలాలు లేవు ఇకనైనా సంబంధిత అధికారులు తక్షణమే పెరిగిన చెట్ల కొమ్మలు తీగలను తీసివేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఈ విషయంపై స్థానిక ఏ.ఈ .నీ వివరణ కోరగా అతి త్వరలోనే చెట్ల కొమ్మలు తొలగిస్తామని ఆయన తెలిపారు.

## నూతన పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గం**

కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని కండెబల్లూర్ గ్రామంలో నూతన పెట్రోల్ బంక్ ను జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంక్ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నాణ్యమైన పెట్రోల్ డీజిల్ వినియోగదారులకు అందించాలని పెట్రోల్ బంక్ యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ సెట్, అస్పత్ వార్ అశోక్ సెట్, రమేష్ దేశాయ్,దెర్పల్ గంగాధర్, శీను పటేల్,గోపాల్ రెడ్డి, సాయ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-3 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

**అక్షరవిజేత,కరీంనగర్:**



ఈ నెల 17, 18 తేదీల్లో జిల్లాలో గ్రూప్ 3 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు గ్రూప్-3 పరీక్షకు విధులు కేటాయించిన అధికారులకు బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభ్యర్థులు నిర్ణీత సమయంలోగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు ఆలస్యంగా వస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని అధికారులను ఆదేశించారు విధులు కేటాయించబడిన అధికారులు ఒకరోజు ముందుగానే పరీక్ష కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఏర్పాట్లు పరిశీలించాలని అన్నారు పరీక్ష నిర్వహించే తేదీల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు తగు చర్య తీసుకోవాలని ఆదేశించారు విద్యుత్ అధికారులు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు అభ్యర్థుల రద్దీని దృష్టిలో ఉంచుకొని బస్సుల సంఖ్యను పెంచాలని ఆర్టీసీకి సూచించారుఅడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ విధులు కేటాయించిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు గుర్తింపు కార్డులను సరి చూసి అభ్యర్థులను పరీక్షకు అనుమతించాలన్నారు అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు పరీక్ష కేంద్రాల్లో తగు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూప్-3 పరీక్ష నిర్వహణ ప్రాంతీయ కోఆర్డినేటర్లు సతీష్ కుమార్ వరలక్ష్మి పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై బీజేపి మాట్లాడడం సిగ్గు చేటు

**అక్షర విజేత వర్ధన్నపేట**



నల్ల చట్టాలు తెచ్చి రైతుల భవిష్యత్తును నాశనం చేయాలని చూసిన బీజేపి నాయకులు రైతులు సంక్షేమం, రైతుల సమస్యలపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని యూత్ కాంగ్రెస్ మండల నాయకులు కూళ్ల యాకాంతం అన్నారు. బుధవారం ఆయన ఓ పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో కీలక పాత్ర పోషించిన రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. దేశంలోనే ఎక్కడా కనివిని ఎరుగని రీతిలో రైతులకు ఇచ్చిన ఋణమాఫీ చేసి రైతుల మన్ననలు పొందిన ప్రభుత్వం కాంగ్రేస్ మాత్రమేనని గుర్తు చేశారు. అంతేకాకుండా రైతులు పండిరచిన ధాన్యం కొనుగోలు చేయడానికి సకాలంలో మార్కెట్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వంలోకి వచ్చాక అన్నదాతకు ఇస్తామని చెప్పిన మద్దతు ధర రూ.500 లను సైతం ఇస్తున్న విషయాలు ప్రతిపోక్షాలు మరిచిపోయి మాట్లాడడం సిగ్గు చేటన్నారు. పనికిరాని సత్యదూరమైన అరోపణలు చేస్తున్న ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేయడమే కాకుండా వాస్తవాలను పరిశీలించి మాట్లాడితే ప్రజలు హర్షిస్తారని యాకాంతం సూచించారు. బీజీపీ,బీఆర్ఎస్ నాయకులకు ధ్యాన్యం కొనుగోలు కేంద్రాలు ఎక్కడ లేవని చెబుతున్నారో కేవలం విమర్శలకు పరిమితం చేయకుండా గ్రామాల్లో తిరిగి చూపించాలని యాకాంతం సవాల్ చేశారు.

## కలంతో పోరాడిన బలశాలి కాళోజీ : ఎమ్మెల్యే కవ్వంపల్లి

అక్ష విజేత,మానకొండూర్:



నిజాం అరాచక పాలన నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప కలం యోధుడు కాళోజీ నారాయణరావు అని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు బుధవారం కాళోజీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులర్పిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు నిజాం అకృత్యాలపై కలంతో పోరాడిన బలశాలి కాళోజీ అని ఆయన పేర్కొన్నారు ప్రజాకవి కాళోజీ నారాయణ రావు తాను బతికినంత కాలం ప్రజల గొంతుకగా పని చేశారన్నారు తెలంగాణ ఉద్యమంలో కాళోజీ పోషించిన పాత్ర మరువలేదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు తన రచనలు సాహిత్యంతో తెలంగాణ సమాజాన్ని జాగృతపర్చిన నిత్య చైతన్యశీలి కాళోజీ అని ఆయన కీర్తించారు కాళోజీ పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శమని ఆయన పేర్కొన్నారు ప్రజల హక్కులపై పాలకులను నిగ్గదీశారని ఎమ్మెల్యే గుర్తు చేశారు.

## పట్నం నరేందర్ రెడ్డిని వెంటనే విడుదల చెయ్యాలి

**మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్**

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి



ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా పోరాడుతున్న మాజి ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్ ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల కష్టాలను విస్మరిస్తూ, అభిప్రాయాలని తుంగలో తొక్కుతున్నప్పుడు ప్రతిపక్ష నాయకులు ప్రజల పక్షణా నిలబడితే నిర్బందిస్తారా? అని ప్రభుత్వంపై మండిపడ్డారు. అమాయక రైతుల పట్ల అప్రజాస్వామికంగా తీవ్ర నిర్బంధం ప్రయోగించటం దుర్మార్గమని అన్నారు. అరెస్ట్ చేసిన మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి ని, అమాయక రైతులని వెంటనే విడుదల చెయ్యాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జైదుపల్లిలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే

ఉపాధ్యాయులు కొత్తగడి అంజిరెడ్డి, సంతోష్, కార్యదర్శి దేవన్నగారి ప్రవిత
వికారాబాద్ ఎంపిడిఓ వినయ్ కుమార్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను తప్పులు లేకుండా నిర్వహిస్తున్నామని వికారాబాద్ ఎంపిడిఓ వినయ్ కుమార్ అన్నారు. బుధవారం వికారాబాద్ మండల పరిధిలోని జైదుపల్లి గ్రామంలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే తీరును ఎంపిడిఓ పరిశీలించారు. ఉపాధ్యాయుడు సంతోష్, కుందోలి యాదమ్మ కుటుంబ వివరాల సేకరణను ఎంపిడిఓ నిశితంగా పరిశీలించారు. మరో ఉపాధ్యాయుడు కొత్తగడి అంజిరెడ్డి సర్వే చేస్తున్న చిట్లపల్లి పోచమ్మ వివరాలను ఎంపిడిఓ పరిశీలించారు. జైదుపల్లిలో మొత్తం ఇండ్లు 273,కుటుంబాలు 353 ఉన్నాయని పంచాయతీ కార్యదర్శి దేవన్నగారి ప్రవిత ఎంపిడిఓ కు తెలిపారు.

## సైన్స్ ఫెస్టివల్‌కు ఏర్గట్ల ఉపాధ్యాయుడు ఎంపిక

అక్షర, విజేత ఏర్గట్ల



జిల్లా ఉన్నత పాఠశాల ఏర్గట్లకు చెందిన భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు గాండ్ల రాజశేఖర్ నవంబర్ 30వ తేదీ నుండి డిసెంబర్ 3వ తేదీ వరకు అస్సాంలోని గౌహతి ఐఐటిలో జరిగే ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్-2024 కు ఎంపికైనట్లు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి తెలియజేశారు. జాతీయస్థాయి సైన్స్ ఫెస్టివల్ కు పాఠశాల నుండి ఉపాధ్యాయుడు ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ గౌహతిలో జరిగే సైన్స్ ఫెస్టివల్ లో వినూత్నమైన కొన్ని కృత్యాలను వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే ఉపాధ్యాయులకు ప్రదర్శించనున్నట్లు తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు మునిరుద్దీన్, ప్రసాద్, పవన్, ఎస్.శ్రీనివాస్, విజయ్ కుమార్, రాజేందర్, రాజ నర్సయ్య, సమిత, ప్రవీణ్ శర్మ, గంగాధర్, కే.శ్రీనివాస్, ఇందిరా, జ్యోతి, సబితా, గంగమోహన్, నరేష్, ట్వింకిల్ కుమార్ ఈ సందర్భంగా రాజశేఖర్ ను అభినందించారు.

## సమగ్రసర్వేను పరిశీలించిన ఆర్.డి.ఓ



అక్షర, విజేత ఏర్గట్ల

మండల కేంద్రమైన ఏర్గట్లలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను ఆర్మూర్ ఆర్.డి.ఓ రాజాగౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేపట్ల ప్రజలకు ఉన్న సందేహాలను ఆయన నివృత్తి చేశారు. సర్వే జరుగుతున్న తీరుని మండల అధికారులను, ఎన్యూమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. వివరాలన్నీ తప్పులు లేకుండా పక్కాగా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలస్పెషల్ఆఫీసర్, స్థానిక తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపిఓ శివచరన్, ఆర్ఐ సదానంద్, జిపి సెక్రటరీ జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిలో స్నానానికి వెళ్లి ఈతరాక యువకుని మృతి





అక్షర విజేత, ఏర్గట్ల :

మండలంలోని తడ్ పాకల్ గ్రామంలో గల గోదావరి నదిలో స్నానానికి వెళ్లి ఈత రాక ఉమ్మాయి రాంచరణ్ తేజ్ అనే యువకుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలం మాణిక్ బండార్ గ్రామానికి చెందిన ఉమ్మాయి గంగమణి కుటుంబం పవిత్ర మాసం సందర్భంగా మధ్యాహ్నం ఒంటి గంటకు తడ్ పాకల్ గోదావరిలో స్నానానికి రాగా వారి కుమారుడు ఉమ్మాయి రామ్ చరణ్ తేజ్ (16) గోదావరిలో స్నానం చేయడానికి వెళ్లి ఈత రాక ప్రమాదవశాత్తు నీట మునిగి చనిపోయారు. మృతుడు రాంచరణ్ నిజామాబాద్ జిల్లా కేంద్రంలో వాణి కాలేజ్ లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నట్లు తెలిపారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని వెలికి తీసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఏర్గట్ల ఎస్సై రాము తెలిపారు. శవాన్ని పరీక్ష నిమిత్తం పోస్ట్ మార్టమ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు.

# విద్యార్థులు క్రీడలతోపాటు విద్యలోను ముందుండాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

విద్యార్థులు క్రీడలతో పాటు విద్యలోను ముందుండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లాలోని శివ రెడ్డి పేట (అనంతగిరిపల్లి) సాంఘిక సంక్షేమ గురుకుల బాలల పాఠశాల,కళాశాల ఆవరణలో 10వ జోనల్ స్థాయి పోటీలలో పాల్గొనే క్రీడాకారులతో మాట్లాడారు . వివిధ పాఠశాలల విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ ద్వారా కలెక్టర్ కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రీడాకారులతో మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలతో పాటు చదువులో ముందుండాలని, క్రీడల వల్ల శారీరక దృఢత్వం తో పాటు మానసికంగా బలపడతారని అన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొనే విద్యార్థులు గెలుపొంది జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని , విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలాన్నారు. క్రీడల్లో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. క్రీడల్లో రాణించినట్లయితే ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకేర్ ప్రసాద్,సాంఘిక సంక్షేమ గురుకుల బాలల పాఠశాల,కళాశాల కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల సాంఘిక సంక్షేమ గురుకుల బాలల పాఠశాల ల విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## శ్రీ లింబచల లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న

# నిషిత గ్రూప్ ఇండస్ట్రీస్ చైర్మన్





అక్షర విజేత, మోర్తాడ్ :

భీంగల్ మండల కేంద్రంలోని 'శ్రీ లక్ష్మీ నరసింహస్వామి' (లింబాద్రి గుట్ట) ఆలయంను బుధవారం 'నిషిత గ్రూప్ ఇండస్ట్రీ' ఛైర్మన్, ముప్కాల్ వాస్తవ్యులు నాయకుడు సంతోష్ సందర్శించారు. అనంతరం ఆలయంలో భగవంతునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను తోటి బంధుమిత్రులతో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు. ఆయన వెంట ముప్కాల్ గ్రామస్తులు జక్కుల రాము, కట్ట మహేష్, గద్దల గంగారాం, శంకర్, ఆలయ అర్చకులు తదితరులు ఉన్నారు.

## ఎస్సీ హాస్టల్‌ను తనిఖీ చేసిన మండల అధికారులు





అక్షర విజేత, ఏర్గట్ల :

మండల కేంద్రంలో గల ఎస్సీ ప్రభుత్వ బాలుర హాస్టల్ ను జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం రెగ్యులర్ గా నిర్వహించే తనిఖీల్లో భాగంగా మండల ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ శివచరణ్ లు తనిఖీ చేసారు. హాస్టల్లో పరిసరాలను, వంట గదిని, వండుతున్న వంట పదార్థాలను పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. హాస్టల్లో ఉంటున్న విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. హాస్టల్ రికార్డులను పరిశీలించారు. మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం వడ్డిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. చలికాలం కావడంతో విద్యార్థులకు అందరికీ దుప్పట్లు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధ వహించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## టీజీఎండిసి చైర్మన్‌ను కలసిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్

అక్షర విజేత, మోర్తాడ్ :



రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్ ఆయన స్వగృహంలో, నూతనంగా నియామకమైన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఎన్.ప్రీతం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియామకమైన ఎన్.ప్రీతం ను మాజీ బాల్కొండ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ అభినందించి, దళితులకు రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి అమలు చేసిన అన్ని సంక్షేమ పథకాలను, అభివృద్ధి పథకాలను వివరించి దళిత ప్రజల ఆధారాభిమానాలు పొందాలన్నారు.

## ఫర్టిలైజర్ షాపును పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖాధికారి వాజిద్ హుస్సేన్

అక్షర విజేత, మోర్తాడ్ :




బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామ జాతీయ రహదారి ప్రక్కనే గల దేవి ఫర్టిలైజర్ షాపును జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఫర్టిలైజర్ దుకాణంలో ఇన్వేటరి వెరిఫికేషన్ సిస్టంలో భాగంగా సదర్శించి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్ పరిశీలించారు. మోర్తాడ్ మండల వ్యవసాయ అధికారి ఏఓ హరీష్, ఏఈఓ లు, పర్టిలైజర్ యజమాని సునీల్ వంశీ దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రను ప్రారంభించిన మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే







**అక్షర విజేత, మోర్తాడ్ :**

ఉమ్మడి నిజాంబాద్ జిల్లా పార్లమెంట్ పరిధిలోగల జగిత్యాల వరకు బిఆర్ఎస్ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ సంక్షేమం కోసం చేపట్టిన పాదయాత్రను మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి జెండా ఊపి బుధవారం ప్రారంభించారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తో పాటు, మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, జిల్లా మాజీపార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, మాజీ జెడ్పి చైర్మన్ రైతులతో పాటు కోరుట్ల గ్రామంలో నుండి జగిత్యాల జిల్లా కేంద్రం వరకు పాదయాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఎన్నో హామీలు ఇచ్చి, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు అంటూ, రైతుల సంక్షేమానికై, రైతులకు ఇచ్చిన 2లక్షల రైతు రుణమాఫీ, 7500 రూపాయల రైతు భరోసా, సన్నని వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్, సబ్సిడీ కింద రైతులకు ఎరువులు విత్తనాలు, ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నెరవేర్చే వరకు ఆధ్వర్యంలో ఉద్యమాలను నిరంతరంగా కొనసాగిస్తామన్నారు. అంతేకాకుండా అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నామమాత్రం గానే ఉన్నాయని, పూర్తిస్థాయిలో ఏ ఒక్క పూర్తిస్థాయిలో అందించిన దాఖలు లేవని వారు ఆరోపించారు. కోరుట్ల నుండి జగిత్యాల వరకు చేపట్టిన రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. పాదయాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక రైతుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పాదయాత్రలో నియోజకవర్గం రైతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జాతర



**అక్షర విజేత, మోర్తాడ్**

బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల కేంద్రం సమీపంలో గల అతి ప్రసిద్ధిగాంచిన, పురాతనమైన, భక్తుల కోరికలు తీర్చే అతి పురాతనమైన శ్రీ నింభ చల శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి జాతరను పురస్కరించుకొని వేద పండితులచే బ్రహ్మోత్సవాలు నిత్యం భక్తుల మధ్య కొనసాగుతూన్నాయి. ఉత్తర తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన శ్రీమన్నింబాచల క్షేత్రంవద్ద బుధవారం భక్తుల గోవింద నామస్మరణతో పులకించిపోయింది. ఈనెల 8 నుంచి భీంగల్ శివారులోని లింబాద్రి గుట్టపై జరుగుతున్న శ్రీలక్ష్మీ నారసింహుని బ్రహ్మోత్సవాలు భక్త జనసందోహం మధ్య వైభవంగా జరుగుతున్నాయి. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారి చక్రం, చక్రతీర్థం, వేద పండితులచే శ్రీలక్ష్మీనరసింహ స్వాముల వారిని, పల్లకీలో కొలువుంచి గిరిప్రదక్షిణ గావించారు. సుమారు 3కిలోమీటర్ల చుట్టు కొలతతో ఉన్న కొండ చుట్టూ గిరిప్రదక్షిణలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. లింబాద్రిగుట్టపై జరుగుతున్న ఈ బ్రహ్మోత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచిభక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, భక్తులకు ఏలాంటి ఆపదలు, పీడలు కలుగకుండా, దుష్టశక్తుల కాపాడేందుకు శ్రీ స్వామివారు శ్రీచక్రతీర్థ స్వామిని కొండ చుట్టూ రక్షణ వలయాన్ని ఏర్పాటు చేస్తాడని, ఇదే గిరిప్రదక్షిణగా ఆలయ అర్చకులు భక్తులకు వివరిస్తుంటారు.

# ఆర్థిక సహాయం అందజేసిన ఆపద్బాంధవుడు!



**తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!**



**అక్షర విజేత ,శివంపేట.**

శివంపేట్ మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామంలో కుర్రాల స్వామి మరణించిన విషయం తెలుసుకొని ఆ కుటుంబాన్ని పరమశించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి 5000వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. మరియు ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందించారు.

అనంతరం ఇదే గ్రామానికి చెందినకొత్తపల్లి నర్సింలు మరణించిన విషయం తెలుసుకొని ఆ కుటుంబాని పరామర్శించినా ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి 5000వేల రూపాయలు ఆర్థిక సాయం మరియు ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ మీ కుటుంబాలకు ఎల్లవేళలా పిల్లుట్ల గ్రామానికి ఏ ఆపద వచ్చిన నేనుంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల నాయకుడు చింత స్వామి, పిల్లుట్ల బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు బుర్ర

ఆంజనేయులుగౌడ్, పిల్లుట్ల వైస్ ప్రెసిడెంట్ పిల్లి శివకుమార్, మాజీ ప్రెసిడెంట్ బబ్బురి వెంకటేష్ ,బుర్ర పోచగౌడ్ ,పిల్లి శ్రీనివాస్ ,కృష్ణ, గులేగారి రాములు ,గుర్రాల శంకర్, గుర్రాల బాలేష్, కమ్మరి సురేష్, పిల్లుట్ల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డప్పు వెంకటేష్ ,దాసరి భూమయ్య, గుండ్రాతి భాష, బిఆర్ఎస్ కార్యకర్తలు మరియు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిచ్కుంద మండల వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ఎంపిక

### నియామక పత్రాను అందజేసిన ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు



**అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గం**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీని ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు తోట ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా దొడ్ల కవిత, ఉపాధ్యక్షులుగా కొంగల శంకర్ ను ఎన్నుకోవడం జరిగింది. 16 మంది సభ్యులతో కూడిన నూతన పాలన మండలిని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి ధ్రువీకరణ పత్రాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి మార్కెట్ కమిటీ పాలకవర్గంలో చోటు కల్పించినందుకు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, పాలకవర్గం ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దెర్పల్ గంగాధర్,సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మున్నూరుకాపు అధ్యక్షులు సాయిని అశోక్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షలుగా ప్రభుత్వానిపై బురద చల్లడం తప్ప పసలేని ఆరోపణలు



**- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి**

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** నగరంలోని కాంగ్రెస్ భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించుకోగానే ఏం చేయాలో అర్థం కాని బిజెపి, బీఆర్ఎస్ నాయకులు తోక కాలిన కోతుల లాగా మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు గడిస్తే అందులో మూడు నెలలు ఎలక్షన్ల సమయం గడిచిందని మిగిలిన సమయంలో ఇచ్చిన హామీలను మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీని 10 లక్షల వరకు పెంచడం, రైతు రుణమాఫీ చేయడం, ఉచితగా సిలిండర్ అందించడం లాంటి హామీలను నెరవేర్చిందని మిగిలిన వాటిని కూడా తొందరలో నెరవేరుస్తుందని ఆయన అన్నారు. రుణమాఫీ కానీ వారికి రుణమాఫీ చేసే విధంగా ప్రభుత్వం ప్రణాళిక పరంగా ముందుకు వెళుతుందని, 2 లక్షల పైన ఉన్న వారికి పైన మిగిలిన డబ్బులు చెల్లిస్తే రుణమాఫీ అవుతుందని ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందని, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతుబంధు పేరుతో అనర్హులైన వారికి రైతుబంధు వేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో అలా కాకుండా అర్హులైన వారికి రైతుబంధు ఇచ్చే విధంగా ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తున్నందున రైతుబంధు ఆలస్యం అవుతుందని ప్రజలు గ్రహించారాని ఇది బిఆర్ఎస్, బిజెపి నాయకులు ఎప్పుడు గ్రహిస్తారో ఆలోచించాలని ఆయన అన్నారు. ఏం మాట్లాడాలో అర్థం కాని స్థితిలో ఉనికి కాపాడుకోవడానికి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, అసలు ప్రజలకు, పార్టీలో గాని అరవింద్ అసలు కనిపించడం లేదని తనను ఎవరు పట్టించుకోవడం లేదని ఉనికి నిలబెట్టుకోవాలని నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అదే విధంగా రాష్ట్రస్థాయిలో కేసీఆర్ ఫామ్ హౌస్ కి పరిమితమైందని కేటీఆర్, హరీష్ రావు ఇష్టం వచ్చినట్టు అబద్ధాలు చెప్తున్నారని ఆయన అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, ప్రతి పేదవారి అకౌంట్లో 15 లక్షల రూపాయలు వేస్తామని చెప్పి ఇప్పటివరకు వేయలేదని, ఇటీవల తెలంగాణలో వరదలు వచ్చినప్పుడు తెలంగాణకు కనీసం 100 కోట్ల వరకు నష్టపరిహారం తేని బిజెపి ఎంపీ అరవింద్ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని, అదేవిధంగా గతంలో ఆర్ అండ్ బి మంత్రిగా ఉన్న ప్రశాంత్ రెడ్డి నిజామాబాద్ జిల్లాకు ఏం చేశాడో చెప్పాలని కనీసం తన నియోజకవర్గంలో పేద వాళ్ళందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేని ప్రశాంత్ రెడ్డి ఈరోజు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టే ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే ముందు ప్రశాంత్ రెడ్డి ఒక్కసారి తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పులను ఆత్మ ఆలోచన చేసుకోవాలని, ప్రతి ఇంటికి ఉద్యోగం ఇస్తామని పేదవాళ్లకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని, దళితులకు 3ఎకరాల భూమి ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిన ప్రశాంత్ రెడ్డి ఈరోజు ఏ ముఖం పెట్టి మాట్లాడుతున్నాడో చెప్పాలని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేసిన అప్పులు మాత్రమే పైనకు కనిపిస్తున్నాయని కానీ దాదాపు రెండు సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్, కళ్యాణ లక్ష్మి, సర్పంచులకు చెక్కులు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు, వివిధ కాంట్రాక్టుల బిల్లులు గాని దాదాపు 70 లక్షల కోట్లు పెండింగ్లో పెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో బిఆర్ఎస్ చేసిన పాపాలను కడుగుతూనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు వెళుతుందని, ఇన్ని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విజయోత్సవాలు చేసుకోకూడదో చెప్పాలని అరవిందును, ప్రశాంత్ రెడ్డినీ మానాల మోహన్ రెడ్డి ప్రశ్నించారు. ప్రశాంత్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు జిల్లాకు మంచి చేయకుండా ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి నాయకులు ప్రజలకు అబద్ధాలు చెప్పే ప్రయత్నం చేస్తున్నారని ఒక్కసారి వారు ఆత్మ ఆలోచన చేసుకొని తమ ప్రభుత్వాలు ప్రజలకు ఏం చేశాయో ఇచ్చిన హామీలను ఎంతవరకు నెరవేర్చాయో చూసుకోవాలని ఇచ్చిన హామీలను దాదాపు 80 శాతం పూర్తి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడటం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు.

## మోర్తాడ్‌లో ప్రజాకవి కాళోజీ నారాయణరావు వర్ధంతి వేడుకలు



**అక్షర విజేత, మోర్తాడ్ :**

ప్రజాకవి కాళోజీ నారాయణ రావు 22వ వర్ధంతి సందర్భంగా మోర్తాడ్ మండలంలో కమిటీ సభ్యులు, టియుఎఫ్ ఆధ్వర్యంలో కాళోజి నారాయణరావు వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి జ్యోతిని వెలిగించి, పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో అన్యాయాన్ని ఎదిరించిన వారే నాకు ఆరాధ్యుడని సగర్వంగా ప్రకటించి, ఉద్యమమే ఊపిరిగా కడదాక జీవించి, స్వరాష్ట్ర ఉద్యమానికి తన రచనలతో స్ఫూర్తి నింపిన, తెలంగాణ సాంస్కృతిక సారథి కాళోజీ నారాయణరావుని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల టీయూఎఫ్ మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఉపాధ్యక్షులు ఎం.గంగాధర్, సలహాదారుడు ఎం.రాజారం, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు!



**అక్షర విజేత ,శివంపేట.**

శివంపేట మండల కేంద్రంలో పేద కుటుంబానికి చెందిన నూతన వధూవరులైన నారాయణ గారి అర్చనకు పదివేలు మరియు మెయ్యడి యాదగిరికి పదివేల చొప్పున ఇరువురి వివాహమునకు, పేదింటి పెళ్లికి పెద్దన్నయ్య మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తాఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్ మరియు పిఎన్జి యువసేన సభ్యులు మరియు ఇరు కుటుంబాల బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## నగరంలోని 57వ డివిజన్‌లో ఆక్రమణపై ఫిర్యాదు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నగరంలోని 57వ డివిజన్ పరధిలో ఉన్న ఏక్ మినార్ (డి-54 కెనాల్ ఎదరుగా) వద్ద ఓ వ్యక్తి రోడ్డును ఆక్రమించి కోకా ఏర్పాటు చేయడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు మున్సిపల్ కమిషనర్కు ఫిర్యాదు చేశారు. రోడ్డుపై కోకా ఏర్పాటు చేయడంతో ఎదురెదురగా వస్తున్న వాహనాలు కనిపించడం లేదని, స్కూల్ పిల్లలు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. వెంటే స్పందించి ఆక్రమణను తొలగించి స్థానికుల సమస్యను పరిష్కరించాలని అమ్జద్ ఖాన్, అమేర్ ఖాన్, అమర్ బిన్ అహ్మద్, సయ్యద్ వాసి, జావెద్ బిన్ సల్మాన్, ఇంతియాజ్ ఖాన్, సయ్యద్ సమీ తదితరులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## భూసేకరణ కోసం సుందరగిరి లో గ్రామసభ

**- ఆర్డీఓ మహేశ్వర్**



**అక్షర విజేత - చిగురుమామిడి:**

గౌరవెల్లి రిజర్వాయర్ క్రింద డి-4 కుడి ప్రధానకాలువ కిలోమీటరు 19.600 నుండి 25.800 కిలోమీటరు వరకు భూమి తవ్వడానికి మండలంలోని సుందరగిరి గ్రామంలో 61.32 ఎకరాల భూమిని రైతుల నుండి ప్రభుత్వం భూసేకరణ చేస్తుందని ఆర్డిఓ మహేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం సుందరగిరి గ్రామంలోని రైతు వేదికలో భూములు కోల్పోతున్న రైతులతో ఆయన గ్రామసభ నిర్వహించారు. భూమి వివరాలను గ్రామసభలో చదివి వినిపించారు. భూసేకరణకు రైతులు సహకరించాలని సూచించారు.ఎలాంటి అభ్యంతరాలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు. ప్రభుత్వము ఎకరాకు ఎంత పరిహారము ఇస్తుందో వెల్లడించిన తర్వాతే మా నిర్ణయం చెప్తామని రైతులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ ఎ.రాములు, డీఈ ప్రశాంత్, ఏఈ నెహ్రూ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అరుణ్,గ్రామపంచా సిబ్బంది అనూరాధ ,కార్తీక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ సభ ఏర్పాట్లను పరిశీలన ప్రభుత్వ సలహాదారు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో నాందెడ్‌లో 14న నిర్వహించనున్నబహిరంగ సభ ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ బుధవారం పరిశీలించారు. వారివెంట ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జరిత, నుడా చైర్మన్ కేశవేణు, కార్పొరేటర్ హరుణ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు కేసుల పరిష్కారంలో మరింత చేయూతనివ్వండి

**-జిల్లా జడ్జీ సునీత కుంచాల**




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

బార్ అండ్ బెంచ్ సమన్వయంతో కక్షిదారులకు మెరుగైన న్యాయసేవలు అందించడం జరుగుతున్నదని జిల్లా జడ్జీ సునీత కుంచాల అన్నారు. న్యాయమూర్తులు, న్యావాదులు మరింత శ్రమిస్తే కక్షిదారులకు న్యాయ ఫలాలు మరిన్ని అందించడానికి అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. నిజామబాద్ బార్ అసోసియేషన్ కార్యాలయాన్ని బుధవారం సందర్శించిన ఆమె న్యాయవాదుల సమావేశంలో మాట్లాడారు. కోర్టుల ద్వారా సత్వర న్యాయాన్ని ఆశిస్తున్న న్యాయార్థుల ఆశలకు అనుగుణంగా కష్టిద్దామని అన్నారు. న్యాయ వ్యవస్త పనితీరులో పారదర్శకత ఎంతో ఉన్నదని, దానిని కాలానికి, సమయానికి అనుగుణంగా మార్చుకుని సివి, క్రిమినల్ కేసులను పరిష్కరించుకుందామని పేర్కొన్నారు. ప్రజలకు అన్ని రాజ్యాంగ వ్యవస్థల కంటే న్యాయ వ్యవస్థ పైన్ ఎక్కువగా ఆధారపడుతారని, ఆ నమ్మకాన్ని దిగ్విణీకృతం చేద్దామని జిల్లా జడ్జీ ఆశించారు. భారత సుప్రీం కోర్టు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు దిగువ కోర్టులపై చాలా ఆశలు పెట్టుకున్నాయని ఇక్కడనే కోర్టు కేసులు పరిష్కారం అయితే ఎంతో మేలు కక్షిదారులకు చేసిన వారం అవుతామని ఆశభావం వ్యక్తం చేసారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు మరింత ఎక్కువగా కలిసికట్టుగా, సమన్వయంతో పనిచేస్తే కోర్టులలో విచారణ దశలో ఉన్న కేసులను పరిష్కరించే వెసులుబాటు లభిస్తుందని అన్నారు. బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ న్యాయవాద సమాజం ఎల్లప్పుడు ప్రజలకు మెరుగైన, త్వరితగతిన న్యాయ సేవలు అందించడానికి అవిరల కృషి చేస్తున్నదని తెలిపారు. జిల్లా ప్రజలకు జిల్లా న్యాయ వ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని నిలబెట్టుతామని కోర్టులలో న్యాయమూర్తుల కొరత, సిబ్బంది కొరత ఉన్న చాలా కోర్టు కేసులు అనుకున్న దానికంటే ఎక్కువగానే పరిష్కారం అవుతున్నాయని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సల్ సభ్యులు మంథని సివిల్ జడ్జీ శ్రీకాంత్ బాబు, జూనియర్ సివిల్ జడ్జీలు ఖుష్బూ ఉపాధ్యాయ్, హరికృష్ణ, హరి కుమార్, చైతన్య బార్ ఉపాధ్యక్షుడు పెండెమ్ రాజు, ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, కార్యదర్శి డి.సురేష్, న్యాయవాదులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**అక్షర విజేత - చిగురుమామిడి:**

చిగురుమామిడి మండల కేంద్రంలోని గ్రామానికి చెందిన ఆరు మంది లబ్ధిదారులకు 1లక్ష 80 వేల రూపాయల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేశారు. కష్ట సమయంలో ఆదుకున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు లబ్ధిదారులు కృత్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమములో మండల ప్రధానకార్యదర్శి పూల లచ్చిరెడ్డి,మండల మహిళా అధ్యక్షురాలు పోలు స్వప్న, గ్రామశాఖ అధ్యక్షులు వంగ కనుకయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు పొన్నం సంపత్, నాయకుల కావ్వంపెల్లి సంజీవ్, దులిమిట్ట నరసిరెడ్డి, బోనగిరి జ్యోతి, బాలకృష్ణ చారీ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లికి పెద్దన్నల ఆదుకున్న కోడూరు శివకుమాఅర్ గౌడ్



**అక్షర విజేత బచ్చన్నపేట :**

బచ్చన్నపేట మండలం లోని కోన్నే గ్రామానికి చెందిన చీర మహేందర్ మాధవి దంపతుల పుత్రిక అక్షయ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి వారికి పెళ్లి కానుకగా 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్ల సిద్ధిరాములు, తాటికొండ నరసింహ చారి,చెవిటి శ్రీకాంత్, చిలుక శ్రీకాంత్,పసుల కిష్టయ్య, పేర్న రాజకుమార్ ,మైల బలరాములు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి దర్శనమునకు విచ్చేసిన భక్తులకు దాహార్తిని తీరుస్తున్న చేతిపంపు!!

**అక్షర విజేత, శివంపేట.**



శివంపేట మండల కేంద్రంలోని ప్రసిద్ధి పురాతన పుణ్యక్షేత్రమైన సికింద్రా పూర్ గ్రామ పరిసర ప్రాంతమైన దట్టమైన అడవుల మధ్య వెలసిన లక్ష్మీనరసింహస్వామి దేవాలయమునకు విచ్చేసిన భక్తులకు దాహార్తిని తీర్చడంతోపాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు వంట చేసుకోవడానికి ఈ చేతి పంపు నీరునే వాడుకోవడం జరుగుతుందని లక్ష్మీనరసింహస్వామి భక్తులు అన్నారు.



## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి పుస్తే మట్టెలు బహుకరణ..

**అక్షర విజేత బచ్చన్నపేట:**

వాస్విక్ ఫౌండేషన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా బచన్నపేట్ మండలంలోని పడమటి కేశ్వాపర్ గ్రామానికి చెందిన రాగురొప్పుల పద్మ ఆనందంల కూతురు అశ్విని వివాహానికి పుస్తేమట్టేలు అందివ్వడం జరిగింది. అనంతరం వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా బిడ్డ పెళ్లికి సహాయం చేయగలరని మాది చాలా నిరుపేదకుటుంబం అని ఫౌండేషన్ బృందానికి తెలపడంతో వాస్విక్ ఫౌండేషన్ యాజమన్యం నిడిగొండ నరేష్ కుమార్, నూకల భాస్కర్ రెడ్డి గారు వెంటనే స్పందించి ఈరోజు ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మేంబర్ ఆముదాల భూపాల్ రెడ్డి, గణేష్ ద్వారా వారి నివాసానికి వెళ్లి అందివ్వడం జరిగింది. అడిగినవెంటనే పూస్తే మట్టెలు అందించినందుకు పెళ్ళికూతురు వారి కుటుంబ సభ్యులు ఎంతో ఆనందాన్ని వ్యక్తపరుస్తు ఫౌండేషన్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గొట్టే చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక



# రేవంత్ కేసీఆర్ శిష్యుడిలా వ్యవహరిస్తున్నారు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

సీఎం రేవంత్ రెడ్డి తన గురువు చంద్రబాబును చూసి పని చేస్తాడనుకుంటే కేసీఆర్ శిష్యుడిలా పని చేస్తున్నాడని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ఇందల్వాయి మండలం గన్నారంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనస్, రైతు భరోసా ఎక్కడ అని సీఎం ను ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులు ఎన్ని ఇబ్బందులు పడ్డారో అన్ని ఇబ్బందులు ఇప్పుడు పడుతున్నారని అన్నారు.

రేవంత్, కేటీఆర్ పరస్పర ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీ వెంట జిల్లా అధ్యక్షుడు, పల్లె గంగారెడ్డి, కోరుట్ల బీజేపీ నాయకులు అనిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా లేజర్ క్లినిక్‌ను ప్రారంభించిన ఎంపీ ధర్మపురి అరవింద్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

హైదరాబాద్ నగరాలకు దీటుగా నిజామాబాదులో స్కిన్ అండ్ హెయిర్, లేజర్ క్లినిక్ ను ప్రారంభించడం అభినందనీయమని ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. జిల్లా ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బుధవారం నగరంలోని ఖలీల్ వాడి లో గల పాత శీతల్ స్కానింగ్ సెంటర్ భవనంలో యాజమాన్యం నర్సింగ్, డాక్టర్ రాజేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చానుస్ స్కిన్ అండ్ హెయిర్, లేజర్ క్లినిక్ ను రిబ్బన్ కట్, జ్యోతి ప్రజ్వలన చేసి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కిన్, హెయిర్ సమస్యల కోసం హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లి చికిత్స పొందే అవసరం లేకుండా, హైదరాబాద్ కు దీటుగా మన నిజామాబాద్ నగరంలో క్లినిక్ ను ఏర్పాటు చేసి సేవలందించడం సంతోషకరమని కొనియాడారు. జిల్లా ప్రజలు ఈ అద్భుతమైన అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని అతి తక్కువ ప్యాకేజీతో లేజర్ ట్రీట్మెంట్స్ అందిస్తామని నిర్వాహకులు తెలపడం శుభపరిణామం అన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి యాజమాన్యం నర్సింగ్, డాక్టర్ రాజేశ్ మాట్లాడుతూ స్కిన్ అండ్ హెయిర్ క్లినిక్ లో అత్యాధునిక మైన పరికరాలతో, నిష్ణాతులైన వైద్యులచే చికిత్స ను అందించనున్నామన్నారు. హెయిర్ ట్రాన్స్ ప్లాంటేషన్ సర్జరీ, లేజర్ హెయిర్ రిడక్షన్, గ్రోత్ ఫ్యాక్టర్ కాన్సెంట్రేట్, మీసో తెరఫీ, కాక్ టెయిల్, ప్లేట్ లెట్ రిచ్ ప్లాస్మా, రెడ్ లైట్ తెరఫీ, మైక్రో నీడ్లింగ్ తెరఫీ, కెమికల్ ఫీలింగ్, ఆధునిక లేజర్ చికిత్సలు అన్ని అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కరుణాకర్, డాక్టర్ శ్రీ శైలం, డాక్టర్ శ్రీనివాస్, అజయ్, ల్యాబ్ టెక్నీషియన్ రాజ్ కుమార్, శశాంక్, దీపిక, యాజమాన్యం వారి కుటుంబ సభ్యులు, క్లినిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో వేగం పెంచాలి

- ధాన్యం కొనుగోలు కేంద్రం, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పరిశీలన..
- లిజిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



**అక్షర విజేత బచ్చన్నపేట:**

బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్ లు సర్వే చేసే విధానం, ఫార్మ్ లలో నమోదు చేసే ప్రక్రియను పరిశీలించి, పరిధి లో 280 గృహాలున్నాయి వీటిని రెండు ఎన్యూమరేషన్ బ్లాకులుగా విభజించి సర్వే చేసేందుకు ఇద్దరు ఎన్యూమరేటర్ లను నియమించిన ట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు (108) కుటుంబాల సమగ్ర సమాచారాన్ని సేకరిం చామని, సర్వే ప్రక్రియ మరింత వేగం పెంచాలని సిబ్బందికి సూచించారు. అలాగే అదే మండలంలోని తమ్మడపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సన్న, దొడ్డు రకం ధాన్యం ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారు? ఇంకా ఎంత ధాన్యం కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని? కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని ప్రతిరోజూ తనిఖీ చేస్తూ, రైతులు ఎక్కువ రోజుల వరకు వేచి చూడకుండా తేమ శాతం రాగానే కాంటా పూర్తిచేసి, మిల్లుకు వెంటనే తరలించాలని సిబ్బందికి సూచించారు. తేమ శాతానికి అనుగుణంగా రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా విస్తృతస్థాయిలో వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డీఏఓ రామారావు నాయక్, డీఎంఓ నరేందర్, తహసిల్దార్ ప్రకాష్ రావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి**
**గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్**




**అక్షర విజేత,ములుగు ప్రతినిధి:**

నవంబర్ 17, 18 తేదీల్లో చేపట్టే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, పరీక్షల నిర్వహణ విజయవంతం చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, అన్ని దశల్లో ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను శాఖాధికారి, సంబంధిత పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ తో సమన్వయం చేసుకొని, ఒక రోజు ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. త్రాగునీటి వసతి, కేంద్రం శానిటేషన్ చేయాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం లోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, అనుమతి లేని సామాగ్రిని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి, కేంద్రంలోకి రాకుండా చూడాలన్నారు. స్క్రైబ్ ల జాబితా పంపించినట్లు, వారికి సంబంధించి ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా విధుల సిబ్బంది, అధికారులు కేంద్రానికి ముందస్తుగా చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పరీక్షల నోటిఫికేషన్ 2022 లో వచ్చినట్లు, పరీక్షల నిర్వహణ లో ఎక్కడ సమస్యలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అబ్జర్వర్, రూట్ అధికారి, ఫ్లయింగ్ స్క్వాడ్, శాఖాధికారి, చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్లు అన్ని స్థాయిల వారికి పరీక్ష నిర్వహణ విషయమై తగు శిక్షణ ఇచ్చి, చిన్న అవాంఛనీయ సంఘటన లు జరగకుండా పరీక్షలు సజావుగా పూర్తి చేయాలని చైర్మన్ అన్నారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, ములుగు జిల్లాలో 2173 మంది గ్రూప్-3 పరీక్షలు వ్రాయనున్నారని, 9 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, పరీక్షా కేంద్రాల్లో నిబంధనల మేరకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షల విజయవంతానికి కమీషన్ ఆదేశాలు, సూచ నల ప్రకారం అన్ని చర్యలు చేపట్టనునట్లు కలెక్టర్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జ్ పి.సంపత్ రావు, ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం, కలెక్టరేట్ సూపర్ ఇండెంట్ శివ కుమార్ పాల్గొన్నారు.

# జోనల్ క్రీడలలో కబడ్డీ
# అండర్ 19లో జాకారం విద్యార్థుల ప్రతిభ

**డాక్టర్ రాములు ఆధ్వర్యంలో వైద్య సేవలు**



**అక్షర విజేత,ములుగు జిల్లా ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల క్రీడల కాళేశ్వరం జోన్ పోటీలు జాకారం గురుకులం లో ముమ్మరంగా కొనసాగు తున్నాయి. ఈ సందర్భంగా జాకారం గురుకులం ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొనసాగుతుండ గా, వివిధ గురుకులకు చెందిన క్రీడాకారులు వివిధ రంగాల పోటీల్లో పాల్గొనగా, గెలుపు కోసం పి ఈ డి పీఈటీలు శిక్షణ మెలుకువలు అందించి గెలుపు కోసం కృషి చేశారు. ఈ పోటీల్లో జాకారం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కబడ్డి అండర్ 19 లో జాకారం విద్యార్థులు విజేతగా నిలువగా, అండర్ 14 లో ఏటూరు నాగారం విద్యార్థులు విజేతగా నిలిచారు. అందరి అభినందనలు పొందారు. ఈ సందర్భంగా డిసీఓ డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు ఫోటో ఎగ్జిబిషన్ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల డిసీఓ.లు బిక్షపతి, శ్రీనివాస్, యాదగిరి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. క్రీడాకారులకు డాక్టర్ సిహెచ్ రాములు ఆధ్వర్యంలో, వైద్య సేవ అందించి మందులు పంపిణీ చేశారు. వైద్య బృందం జాయిసీ రాచెల్, వెంకన్న, తిరుమల,నసీమ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ క్రీడాకారులకు నాణ్యమైన భోజనంతో పాటు వసతులు ఏర్పాటు చేయడం పట్ల పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ నల్లబెల్లి సాంబయ్య పటేల్, జాకారం పాఠశాల ఉపాధ్యాయుల బృందం సురేష్ బాబు, రామ్ రెడ్డి, పిచ్చిరెడ్డి, మమత, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, భాస్కర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# నవాబు పేట్ నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రాథోడ్ గీత సింగ్ నియామకం

**వైస్ చైర్మన్‌గా మాలిస్ బల్వంత్ రెడ్డి**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

నవబుపేట్ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం జరిగింది ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది,చైర్మన్ గా రాథోడ్ గీత సింగ్ వైస్ చైర్మన్ గా మాలీసు బల్వంత్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ గీత సింగ్ పాలక మండలి సభ్యులు ఈ రోజు చించల్ పేట్ శాసనసభ్యులు కాలే యాదయ్య నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. చైర్మన్ రాథోడ్ గీత సింగ్ మాట్లాడుతూ నవాబుపేట్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ,స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్యకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ముమ్మందు పార్టీ అభివృద్ధికి మరియు మార్కెట్ అభివృద్ధికి ఎమ్మెల్యే కాలే యాదయ్య సూచనల మేరకు కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు. నవపేట్ మండల్ మార్కెట్ కమిటీ మెంబర్లుగా 12 మంది నియమితులయ్యారు.

నవపేట్ మార్కెట్ కమిటీ మెంబర్లు

1. ఎండి ఖదీర్
2. డి మహేందర్ రెడ్డి
3. కాముని బాలరాజ్
4. చాకలి లింగయ్య
5. దయ్యాల బలరాములు
6. చిట్టపు రాజశేఖర్ రెడ్డి
7. కుమ్మరి అంజయ్య
8. జటోత్ సాయిరాం
9. వడ్ల పార్వతమ్మ
10. తలారి కుమార్
11. కౌకుంట్ల వెంకటేశం
12. కందాడ నరసింహారెడ్డి

నవపేట్ మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ కమిటీ మెంబర్లు బుధవారం నాడు చేవెళ్ళ శాసనసభ్యులు కాలే యాదయ్యను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు.

# విద్య,వైద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి




నిధులు కేటాయించడం జరిగిందని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు ఐఐటి, నీట్ వంటి పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని వారిపై కొంత దృష్టిసారిస్తే ఇంకా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అన్నారు. ప్రతి ఒక్క ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తమ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం, ప్రతి రోజూ పాఠశాల కి వచ్చేలా చర్యలు తీసుకోవాలని , వేరే ఏ కారణాల వల్ల పాఠశాలకి రాని (డ్రాప్ ఔట్స్) విద్యార్థి వివరాలు సేకరించి అవగాహన కల్పించి పిల్లల 100 శాతం హాజరు ఉండేలా చూసుకోవాలి కోరారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వచ్చే యస్.యస్.సి పరీక్షల్లో మంచి జి.పి.ఎ లతో అందరూ 100 శాతం ఫలితాలు వచ్చేలా వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అదేశించారు. అటు కేంద్ర, రాష్ట్రాల నుండి వచ్చే నిధుల కేటాయింపు వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా లో ఉన్న అన్ని మహిళా రెసిడెన్షియల్ పాఠశాలల్లో డైట్ చార్జెస్ ప్రకారం మ్యేను అనుసరించి ఫోస్టిక రుచికరమైన భోజనం , సమయానికి కోసమోటిక్ చార్జెస్ అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్క విధ్యర్ణి విద్యార్థుల ఆరోగ్య విషయాల అవరం అయితే ప్రతి ఒక్క ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో మెడికల్ హెల్త్ కాంప్లు నిర్వహించి వారి ఆరోగ్యాన్ని సంరక్షించేల చర్యలు ఉండాలని, చుట్టూ పక్కల పరిసర ప్రాంతాలలో నిరు నిల్వ ఉండకుండా వాటి పై దోమల పిచికారీ చేసేలా చర్యలు ఉండాలని అన్నారు. ప్రతి ఒక్క అనాథ పిల్లలను సంరక్షణ ముఖ్యం అని వారికి రాష్ట్రం నుండి వచ్చే సదుపాయాల కల్పించి, వారికి బాలిక బాలురు సధరం ద్వారా విద్య అంచించెలా చర్యలు ఉండాలని కోరారు. హనుమకొండ పశ్చిమ ఎం.ఎల్.ఏ నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ నగరంలో ఉన్న ప్రతి ఒక్క కాలనీ లో ప్రతి రోజూ పారిశుద్ధ్య పనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం అని అన్నారు. ప్రతి రోజూ సానిటైజేషన్‌తో పాటు వేరే ఇతర పారిశుధ్య పనులు నిర్వర్తించేల ప్రతి ఒక్క పారిశుధ్య కార్మికుల బాధ్యత అని అన్నారు. రాష్ట్రం నుండి వచ్చే ప్రతి ఒక్క పైసా అభివృద్ధి కోసం ఖర్చు చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో వరంగల్ నగరం స్మార్ట్ సిటీ వైపు నడిచే విధంగా అందరూ భాగస్వామ్యం అవ్వాలని కోరారు. స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడతూ ప్రభుత్వ విద్యారంగాన్ని పటి ష్టం చేయాలని, ప్రతి ఒక్క ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని విద్యాశాఖ అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు అన్నారు. ప్రభుత్వ పాఠశాల లో మధ్యాహ్న భోజన పథకం, ప్రతి రోజూ పాఠశాల కి వచ్చేలా చర్యలు తీసుకోవాలని , వేరే ఏ కారణాల వల్ల పాఠశాలకి రాని (డ్రాప్ ఔట్స్) విద్యార్థి వివరాలు సేకరించి అవగాహన కల్పించి పిల్లల 100 శాతం హాజరు ఉండేలా చూసుకోవాలని కోరారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వచ్చే యస్.యస్.సి పరీక్షల్లో మంచి జి.పి.ఎ లతో అందరూ 100 శాతం ఫలితాలు వచ్చేలా వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అదేశించారు. వర్ధన్నపేట ఎం.ఎల్.ఏ కే.ఆర్. నాగరాజు మాట్లాడుతూ పట్టణం లో ఉన్న ప్రతి ఒక్క విధి లైట్లు , అలాగే మున్సిపల్ నిల్ల నాళ్ళలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా కాజీపేట బట్టుపల్లి ఓ.ఆర్.ఆర్ పరిసర ప్రాంతాలలో విధి దీపాలు లేవు అని ఎన్నో దరఖాస్తులు వస్తున్నాయి అని వాటి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి అదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. అప్పయ్య మాట్లాడుతూ జిల్లా లో ఉన్న అన్ని వైద్య ఆరోగ్య విషయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు, ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీలకు లకు సమయానికి ఆహారం అందిస్తున్నాం అని ప్రతి పాలు గుడ్లు మొదలైన పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నాం అని అన్నారు. జిల్లాలో ఉన్న అంగన్వాడీ, ఆశ సిబ్బంది కి ప్రత్యేక ట్రైనింగ్ ఇచ్చి నగరం , అన్ని మండలాల్లో ఉన్న ప్రతి కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల అవగాహన ఉండేలా చర్యలు తీసుకుంటున్నమని అన్నారు. సమావేశంలో నగర మేయర్ గుండుసుధా రాని, జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య, వరంగల్ నగరపాలక సంస్థ కమీషనర్ అశ్వనీతానాజి వాకడే, అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగపద్మజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాధాల నివారణకు చర్యలు

**అక్షరవిజేత,జయశంకర్ భూపాలపల్లి :**

రహదారి ప్రమాదాలు నివారణకు పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో రహదారి ప్రమాదాలు నివారణ చర్యలపై పోలీస్, ఆర్అండ్‌బి, జాతీయ రహదారులు, పీఆర్, రవాణా, వైద్య, మున్సిపల్, ఆర్టీసీ, సింగరేణి తదితర అధికారులతో జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2022 నుండి 2024 వరకు జరిగిన రహదారి ప్రమాదాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు జరుగుతున్న 14 ప్రమాదకరమైన బ్లాక్ స్పాట్స్ గుర్తించామని అన్నారు. గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు నివారణకు పోలీస్, రవాణా, ఆర్ అండ్ బి అధికారులు పరిశీలించి తగురక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రమాదాలకు గురయ్యే ప్రధాన ప్రాంతాలైన స్కూల్ జోన్లు, రహదారి మలుపులు, జనసంచార రద్దీ ప్రాంతాల్లో రహదారి భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేయాలని సూచించారు. వాహనాలు మితిమీరిన వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని నిరంతరం తనిఖీలు చేపట్టాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. సింగరేణి, కెటిపిపి మరియు ఇసుక రవాణా చేయు వాహనాలు అధికతోడు, వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల ప్రాణాలను కాపాడటం మన భాద్యతని, రోడ్డు భద్రత, నిబంధనలు, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించొచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించి రహదారి భద్రతా చర్యలకు సహకరించడంతో వేగ నియంత్రణ చర్యలు పాటించాలని ఆయన సూచించారు. రహదారుల ప్రక్కన పెరిగిన చెట్లు కొమ్మలు వల్ల రహదారి కనిపించక ప్రమాదాలు వాటిల్లే అవకాశం ఉందని చెట్లు కొమ్ములు తొలగించాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రమాదాలలో గాయపడిన వారికి అత్యవసర వైద్య సహాయం అందించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. అత్యవసర సేవల ఫోన్ నంబర్లు కు కాల్ చేసే విధంగా 108, 100 నంబర్లు సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు నియంత్రణ చేయాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. వాహనాలు రహదారుల వెంబడి పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. లోవర్ లోడ్ వల్ల రహదారులు దెబ్బతినడమే కాకుండా ప్రమాదాలు జరుగుతున్నాయని అలాంటి వారికి జరిమానా విధించాలని సూచించారు. ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో కాటారం భూపాలపల్లి డివిజన్లలో ఇప్పటి వరకు 17 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ లో శిక్షలు.పడినట్లు తెలిపారు. వాహనాలు వేగ నియంత్రణకు జిల్లా సరిహద్దుల్లో స్పీడ్ గన్స్ ఏర్పాటు ద్వారా పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 2022 నుండి 2024 వరకు 723 రహదారి ప్రమాదాలు జరిగాయని వాటిలో 234 మంది ప్రాణాలు కోల్పోయారని, కొంతమందికి గాయాలైనట్లు తెలిపారు. తప్పుడు నంబర్లు వినియోగించే వాహనాలను, నంబర్లు లేని వాహనాలను సీజ్ చేసి పోలీస్ కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. టిజి ఎండిసి అధికారులు పరిమితికి మించి ఇసుక లోడ్ చేయకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జాతీయ రహదారులు, పోలీస్, రవాణా అధికారులు బ్లాక్ స్పాట్స్ తనిఖీ చేసి రక్షణ చర్యలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గుంతలు గుర్తించి మరమ్మతులు చేపట్టాలని అన్నారు. రహదారుల. మధ్యలో ఫ్లెక్సీలు ఏర్పాటు వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఫ్లెక్సీలను తొలగించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, జాతీయ రహదారుల ఈ ఈ మనోహర్, ఆర్టిఓ సంధాని, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# దాడికి పాల్పడిన వారిని వదిలే ప్రసక్తే లేదు

చేసిన బీఆర్ఎస్ ఇప్పుడు వారి స్వార్థం కోసం అమాయక ప్రజలను రెచ్చగొడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కెసిఆర్ ఈ దాడిని సమర్ధిస్తారా..**

కావాలనే కుట్రపూరితంగా కలెక్టర్ పై బీఆర్ఎస్ శ్రేణులు దాడికి పాల్పడ్డాయని భట్టి వి ఫైర్ అయ్యారు. అమాయక గిరిజనులను రెచ్చగొట్టి దాడికి ఉసిగొల్పారని దుయ్యబట్టారు. ఇది బాధ్యత కలిగిన ప్రతిపక్షం చేయాల్సిన పని కాదని, తాము ప్రతిపక్షంలో ఉండగా ఇలా వ్యవహరించలేదన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు రావడం బీఆర్ఎస్ కు ఇష్టం లేదా అని నిలదీశారు. కలెక్టర్ పై దాడిని కేసీఆర్ సమర్థిస్తున్నారా? అని ప్రశ్నించారు. దాడులు సమస్యలకు పరిష్కారం కాదని ఏదైనా అభ్యంతరం ఉంటే అధికారులతో చర్చించి పరిష్కరించుకోవాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో భావవ్యక్తీకరణ స్వేచ్ఛం ఉందన్నారు. పరిశ్రమలను పెద్దఎత్తున తీసుకోచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. గ్రామాల్లో కూడా అభివృద్ధిని విస్తరిస్తామన్నారు. వెనుకబడిన కొడంగల్ ను అభివృద్ధి చేయాలని సీఎం నిర్ణయించారని అందులో భాగంగానే కొడంగల్ కు పరిశ్రమలు తీసుకువస్తున్నామన్నారు.

**కేటీఆర్ అక్కడకు వెళ్లింది అందుకే**

కేటీఆర్ ఢిల్లీ పర్యటనపై భట్టి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్.. ఢిల్లీకి ఎందుకు వెళ్లావ్? ఎవరికోసం వెళ్లావ్? ఎవరిని కలిశావ్? ఏం చేద్దామనుకుంటున్నావ్ అని ప్రశ్నించారు. మీరు చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు, విచారణకు గవర్నర్ నుంచి అనుమతి తప్పించుకోవడానికే కేటీఆర్ ఢిల్లీకి వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర రైతులను ఉద్ధరిస్తాన్న మీరు అక్కడ ఎందుకు పోటీ చేయడం లేదని నిలదీశారు. నిన్నటి వరకు బీజేపీతో పోరాటం చేశానని చెప్పుకున్న మీరు ఇప్పుడు మహారాష్ట్రలో బీజేపీకి ఓటు వేయాలని దేనికోసం పిలుపు ఇస్తున్నారన్నారు. ఢిల్లీలో బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఒప్పందం కుదిరిందని ఆ ఒప్పందం కుదిరిన వెంటనే కేటీఆర్ బయటకు వచ్చి మహారాష్ట్రలో కాంగ్రెస్ కు ఓటు వేయొద్దంటూ చెబుతున్నారన్నారు. తమకు గవర్నర్ పట్ల నమ్మకం ఉందని ఫార్ములా ఈ రేస్ విచారణకు అనుమతి వస్తుందనే విశ్వాసం ఉందన్నారు. ఈ కేసులో చట్టప్రకారం ముందుకు వెళ్తామన్నారు.

# బతుకమ్మ కుంటకు పూర్వ వైభవం

**అక్షరవిజేత,హైదరాబాద్ :**

రెండు నెలల్లో బతుకమ్మ కుంటకు పూర్వ వైభవం తీసుకొస్తామని తెలిపారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. బతుకమ్మకుంట ప్రాంతంలో ఉన్న ఇండ్ల కూల్చివేతలు ఉండవన్నారు. బతుకమ్మకుంటనుపునరుద్దరిస్తామన్నారు. ప్రస్తుతమున్న ఐదెకరాల విస్తీర్ణంలోనే పునరుద్దణ చేస్తామన్నారు. బతుకమ్మకుంటలోకి వరద నీరు వచ్చే మార్గాలపై రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులతో చర్చిస్తామన్నారు. నేడు రంగనాథ్ బతుకమ్మ కుంట ప్రాంతాన్ని సందర్శించారు.. అనంతరం స్థానికులతో మాట్లాడారు. వారిలో ఉన్న భయాన్ని తొలగించారు..కూల్చివేతలు చేపట్టడానికి రాలేదని స్పష్టం చేశారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. బతుకమ్మ కుంటలో మొలిచిన చెట్లను జెసిబితో తో తొలగిస్తున్నట్లు తెలిపారు. దీంతో స్థానికులు అందరూ రంగనాథ్ మాటలకు చప్పట్లు కొట్టారు. ఇప్పటి వరకు ఉన్న ఏ ఒక్క నిర్మాణాన్ని కూడా కూల్చమని హామీ ఇచ్చారు. ఇప్పుడు ఉన్న కుంటను అభివృద్ధి చేసి చుట్టూ పార్క్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ , హైడ్రా నోటీసులు ఇచ్చే అధికారం ఉందని, హైడ్రా నోటీసులు ఆక్రమణదారులకు వెళ్తూనే ఉంటాయన్నారు. నాగారంలో రోడ్డు కబ్జా చేసి కట్టిన నిర్మాణాలను ఈరోజు కూల్చేశామన్నారు. ఐదు కాలనీలకు వెళ్ళే రొడ్డును ఆక్రమించారని క్లారిటీ ఇచ్చారు. తమకు స్థానికులు కంప్లెయింట్ చేయడంతో సర్వే చేశామన్నారు. 15 ఏళ్లుగా కబ్జాలో ఉన్న నిర్మాణాలు తొలగించామని రంగనాథ్ పేర్కొన్నారు. నాగారంలో ఆక్రమణలు కూల్చివేతనాగారం మున్సిపాలిటీ పరిధిలోనీ సిరిపురం కాలనీలో రోడ్డు ఆక్రమణను హైడ్రా అధికారులు కూల్చివేశారు. తమ కాలనీలో రోడ్డు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారంటూ స్థానికులు ఇచ్చిన పిర్యాదు మేరకు విచారణ చేపట్టిన హైడ్రా అధికారులు రోడ్డు ఆక్రమణ నిజమేనని నిర్ధారించారు. నేటి ఉదయం సిరిపురం కాలనీకి చేరుకున్న రెండు హైడ్రా బృందాలు జేసిబీ సాయంతో ఆక్రమణలు కూల్చివేశారు. రోడ్డు కబ్జా చేసిన పాపి రెడ్డిపై కూడా చర్యలు తీసుకుంటామని హైడ్రా అధికారులు వెల్లడించారు.

# తెలంగాణ పర్యటనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..

**అక్షరవిజేత,హైదరాబాద్ :**



**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రోజుల పాటు తెలంగాణలో పర్యటించనున్నారు. రాష్ట్రపతి పర్యటన ఈ నెల 21, 22 తేదీల్లో హైదరాబాద్‌లో కొనసాగనుంది. ఆమె 21వ తేదీ (గురువారం) సాయంత్రం హకీంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే కోటి దీపోత్సవానికి హాజరవుతారు. మరుసటి రోజు 22న (శుక్రవారం) హైటెక్ సిటీలోని శిల్పకళా వేదికలో లోక్ మంథన్ 2024 కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.**